


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను


సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 148 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 5 అక్టోబర్ 2025 | వెల : 4/-

## నాటి ఆర్జేడీ ఆటవిక పాలనవల్లే నేటికీ బీహారీల వలసలు

- గత రెండేళ్లలో బిహార్‌లో 50 లక్షల మందికి ఉపాధి
- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆర్జేడీ హయాంలో విద్యావ్యవస్థ నిరాధరణకు గురైంది
- పిల్లలకు సరైన విద్యావశాలు దొరకలేదు
- అభివృద్ధి లేకపోవడంతో పేదరికంలో ఉన్న పేరెంట్స్ పిల్లలను బడులకు బదులుగా పనులకు పంపారు
- దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉంది
- బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుంది


వివరాలు 2లో..


# ఎన్నికలపై పిటిషన్



- బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్...
- 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు
- తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో పిటిషన్
- తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.
- రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్‌భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే.

ఢిల్లీ

తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల - మిగతా 3లో

## స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఫోకస్



- అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..
- ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు.
- జట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే
- ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు
- దీని కోసం త్రి మెన్ కమిటీని బీజేపీ ఏర్పాటు

హైదరాబాద్


తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలు పెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ - మిగతా 3లో



## ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్‌మెంట్ మారదు.. త్వరలోనే టెండర్లు

- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చర్యలు
- 2017- 18లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరించాం
- 4 లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుంది
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6 లేన్లుగా మారుతుంది
- ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం విషయంలో ఆందోళన వద్దు

## నక్సల్స్‌తో చర్చల్లేవ్.. లొంగిపోండి



- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హెచ్చరిక
- మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు
- మావోయిస్టులను మార్చి 31, 2026 నాటికి నిర్మూలిస్తాం
- ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తాం
- నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలి
- కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలి



## దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుంది

- దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించాం
- పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదు
- కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారు
- భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ఇక ఉద్యోగాలే.. ఉద్యోగాలు





- అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొన్ని నియామకాలను రేవంత్ సర్కార్ చేపట్టింది.
- డీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-1, గ్రూప్-3 నోటిఫికేషన్లు వేసింది
- అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ఎప్పుడిస్తారని ప్రతిపక్షాలతోపాటు నిరుద్యోగ యువత ప్రశ్నిస్తోంది.
- అన్ని వైపుల నుంచి వస్తున్న ఒత్తిడి, లోకల్ బాడీ ఎన్నికలు, ఇతర కారణాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించేందుకు సిద్ధమైంది

హైదరాబాద్

తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించేందుకు సిద్ధమైంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొన్ని నియామకాలను రేవంత్ సర్కార్ చేపట్టింది. డీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-1, గ్రూప్-3 నోటిఫికేషన్లు వేసింది. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ఎప్పుడిస్తారని ప్రతిపక్షాలతోపాటు నిరుద్యోగ యువత ప్రశ్నిస్తోంది. ఈ మధ్య కాలంలో నిరుద్యోగులు ఆందోళనలు కూడా చేపట్టారు. అన్ని వైపుల నుంచి వస్తున్న ఒత్తిడి, లోకల్ బాడీ ఎన్నికలు, ఇతర కారణాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించేందుకు సిద్ధమైంది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ముగిసింది. పెండింగ్‌లో ఉన్న కొన్ని పోస్టుల భర్తీ కూడా జరిగిపోయింది. న్యాయపరమైన అడ్డంకులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అందుకే ఇకపై జాబ్ - మిగతా 3లో

# నాటి ఆర్జేడీ ఆటవిక పాలనవల్లే నేటికీ బీహారీల వలసలు

**ఇంటర్నెట్ డెస్క్:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలైన ఆర్జేడీ, జేడీయూ కాంగ్రెస్ బీజేపీ నేతలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇవాళ ప్రధాని నరేంద్రమోదీ బీహార్ రాజధాని పట్నాలో స్కిల్స్, ఎడ్యుకేషన్‌కు సంబంధించి రూ.62 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్జేడీపైన, కాంగ్రెస్ పార్టీపైన ప్రధాని విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ ఆటవిక పాలన కారణంగా బీహారీ యువత వలసలు వెళ్లాల్సి వస్తోందని ప్రధాని విమర్శించారు. ఆర్జేడీ హయాంలో విద్యావ్యవస్థ నిరాధరణకు గురైందన్నారు. పిల్లలకు సరైన విద్యావశాలు దొరకలేదని ఆరోపించారు. అభివృద్ధి లేకపోవడంతో పేదరికంలో ఉన్న పేరెంట్స్ పిల్లలను బడులకు బదులుగా పనులకు పంపారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీహార్ కోసం చేసిందేమీ లేదని ప్రధాని విమర్శించారు. ఓ కాంగ్రెస్ నాయకుడు ఎన్నికలు ఎక్కడ ఉంటే అక్కడ వాలిపోయి అసత్యాలు ప్రచారం చేస్తుంటాడని రాహుల్‌గాంధీని ఉద్దేశించి అన్నారు. నితీశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు బీహార్‌ను ఎంతో అభివృద్ధి చేసిందని ప్రశంసించారు. ఇప్పుడు ఆ కాంగ్రెస్ నాయకుడి అబద్ధపు ప్రచారాలను బీహారీలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది



యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనతో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు.

20 ఏళ్ల క్రితం బిహార్‌లో విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం వల్ల యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోవాల్సి వచ్చిందని ప్రధాని అన్నారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పు వల్ల బిహార్‌కు వలసలు ప్రధాన సమస్యగా మారాయన్నారు. వాటిని అరికట్టాలంటే రాష్ట్రంలోనే ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని.. అందుకు అనుగుణంగా నీతీశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తమ ప్రభుత్వం గత దశాబ్దంలో దేశంలో 5,000 ఐటీఐల ను ప్రారంభించిందని.. అవి పారిశ్రామిక విద్యకు ముఖ్యమైన కేంద్రంగా మాత్రమే కాకుండా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి వర్క్‌షాప్‌లుగా కూడా పనిచేస్తున్నాయన్నారు.

దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దుకునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# 'మీరేం ఒంటరి కాదు..' విజయ్‌కు దన్నుగా ఢిల్లీ పెద్దలు!

కరూర్ తొక్కిసలాట ఘటనలో కుట్ర కోణం ఉందంటూ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కగళం మొదటి నుంచి ఆరోపిస్తోంది. అయితే మద్రాస్ హైకోర్టు మాత్రం కనీస ఆహారం, మంచి నీళ్ల సదుపాయం కల్పించలేని స్థితిలో ర్యాలీని ఎందుకు నిర్వహించారని, ఘటన తర్వాత అక్కడి నుంచి ఎందుకు పారిపోయారని.. ప్రశ్నలు గుప్పిస్తూనే ఆ పార్టీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ తరుణంలో.. తమిళ రాజకీయాల్లో విజయ్ టీవీకే పార్టీ మనుగడపై అనిశ్చితి నెలకొంది. ఘటనకు విజయ్, టీవీకే పూర్తి బాధ్యత అంటూ అధికార డీఎంకే విమర్శలతో తిట్టిపోస్తోంది. ఇటు సోషల్ మీడియాలోనూ విజయ్‌కు వ్యతిరేక క్యాంపెయిన్ నడుపుతూ.. ఈ వేడి చల్లారకుండా చూసుకుంటోంది. అయితే ఈ అనిశ్చితినే తమకు ప్లస్‌గా మల్చుకునేందుకు ఇటు జాతీయ పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. తాజాగా బీజేపీకి చెందిన ఓ అగ్రనేత విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం ఒకవేళ అధికార డీఎంకే అన్యాయంగా గనుక లక్ష్యంగా చేసుకుంటే.. విజయ్ ఒంటరేం కాదని ఆ అగ్రనేత చెప్పినట్లు తెలుస్తోంది. డీఎంకే ఎలాంటి చర్యలకు ఉపక్రమించినా ఓర్పు పాటించాలని.. ?వ్యూహాత్మకంగా ఎదురు దాడి చేయమని ఆ ఢిల్లీ పెద్ద, విజయ్‌కు సూచించినట్లు సమాచారం. మరోవైపు.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇదివరకే విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఘటనకు సంబంధించి వివరాలను ఆయన ఆరా తీశారు. తద్వారా పరోక్షంగా విజయ్‌కు సానుభూతి ప్రకటించడంతో పాటు అండగా నిలబడతామని ఈ రెండు జాతీయ పార్టీలు



సంకేతాలు అందించాయనేది స్పష్టమవుతోంది కరూర్ ఘటనలో డీఎంకే పార్టీనే మెయిన్ టార్గెట్ చేసుకుని బీజేపీ విమర్శలతో విరుచుకుపడుతోంది. ఈ విషయంలో ప్రతిపక్ష అన్నాడీఎంకే కంటే దూకుడు ధోరణి ప్రదర్శించడం రాజకీయ పరిశీలకులను ఆశ్చర్యపరిచింది. ఇక ఘటన తర్వాత.. ఆగమేఘాల మీద, అదీ మునుపెన్నడూ లేని రీతిలో తమ ఎంపీలను బృందంగా తమిళనాడుకు పంపింది. ఈ బృందం కరూర్‌ను పరిశీలించి.. బాధితులతో, ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడింది. టీవీకేతో పాటు డీఎంకే ప్రభుత్వం కూడా కరూర్ ఘటనకు బాధ్యత వహించాల్సిందేనని ఆ కమిటీ తేల్చి చెప్పింది. ఈ క్రమంలో ర్యాలీకి అనుమతి ఇవ్వడం, సరైన భద్రత కల్పించకపోవడం లాంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. ఇటు కాంగ్రెస్.. డీఎంకేతో పొత్తులో కారణంగా తటస్థ వైఖరి అవలంభిస్తోంది. అందుకే ఘటనపై అధికార, టీవీకే పార్టీల్లో ఎవరినీ నిందించడం లేదు. కేవలం సానుభూతి ప్రకటన, నష్టపరిహారం అందజేత లాంటివి మాత్రమే చేసింది. దీంతో ద్రవిడ పార్టీల డామినేషన్‌ను తట్టుకుని ఓటు బ్యాంకు పెంచుకునే ప్రయత్నాలు చేస్తోందా? అనే అనుమానాలకు తావిస్తోంది. అయితే.. బీజేపీ, కాంగ్రెస్‌లు చేస్తున్న ఈ ప్రయత్నాలు విజయ్‌కు ఉన్న భారీ ఫ్యాన్ బేస్‌ను ఆకర్షించే ప్రయత్నంగానే కనిపిస్తోందని అక్కడి రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**సమీకరణం.. మారేనా?**

వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఒంటరిగానే టీవీకే వెళ్తుందని.. సింహం సింహమేనని, సింగిల్‌గా పోటీకి వెళ్తుందని.. డీఎంకే తమ రాజకీయ ప్రత్యర్థి అని, బీజేపీ సైద్ధాంతిక విరోధి అని.. తాను ఏ కూటమిలో భాగం కాదని, అయితే అధికార ఏర్పాటులో కలిసి వచ్చే పార్టీలకు భాగం ఇస్తానని విజయ్ ఇదివరకు ప్రకటించారు. అయితే కరూర్ ఘటన నేపథ్యంలో.. ఆ నిర్ణయం మారే అవకాశం లేకపోలేదు!. ఇప్పటికే విజయ్ తొక్కిసలాట ఘటనలో తనకు మద్దతు తెలిపిన జాతీయ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ సంగతేమోగానీ.. బీజేపీంఅన్నా డీఎంకే మాత్రం ఎలాగైనా విజయ్‌ను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయొచ్చని, డీఎంకే వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని టీవీకే అధినేత కూడా అందుకు ఓకే చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే మాత్రం విజయ్‌ను నమ్ముకుని ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చిన చిన్న పార్టీలకు పెద్ద షాకే అని చెప్పొచ్చు.

# నవంబరు 23న.. భారత్‌కు నీరవ్‌మోదీ అప్పగింత?


**ఇంటర్నెట్ డెస్క్:** పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.వేల కోట్ల మేర మోసగించి యూకే పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ అప్పగింత వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అతడిని భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైనట్లు సమాచారం. నవంబరు 23న నీరవ్‌ను భారత అధికారులకు అప్పగించే అవకాశాలున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అప్పగింత ప్రక్రియకు సంబంధించి భారత ప్రభుత్వం బ్రిటిష్ అధికారులకు తాజాగా హామీపత్రం అందజేసింది. నీరవ్‌ను భారత్‌కు తీసుకొచ్చాక కేవలం మోసం, మనీలాండరింగ్ కేసుల్లో మాత్రమే విచారిస్తామని, ఇతర ఏజెన్సీల కస్టడీకి ఇవ్వబోమని అందులో పేర్కొన్నట్లు సమాచారం. సీబీఐ, ఈడీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్, కస్టమ్స్, ఆదాయపు పన్ను విభాగం సంయుక్తంగా ఈ హామీ పత్రాన్ని అందజేసినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. అంతేగాక, భారత్‌కు అప్పగించిన తర్వాత నీరవ్ మోదీని ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైల్లో ఉంచనున్నట్లు అందులో పేర్కొన్నారట. అతడికి హై ప్రొఫైల్ ఖైదీలకు అందించే సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించినట్లు సమాచారం. తన అప్పగింత ప్రక్రియను సవాల్ చేస్తూ ఇటీవల నీరవ్ మోదీ మరోసారి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తనను భారత్‌కు అప్పగిస్తే దేశంలోని బహుళ విచారణ సంస్థలు దర్యాప్తు పేరుతో చిత్రహింసలకు గురిచేస్తాయని అతడు తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ కేసు మొత్తాన్ని తిరిగి ప్రారంభించాలని అభ్యర్థించాడు. ఈ పిటిషన్‌ను లండన్ కోర్టు అంగీకరించింది. ఈ క్రమంలోనే భారత దర్యాప్తు సంస్థలు హామీ పత్రాన్ని సమర్పించాయి. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. నవంబరు 23న తదుపరి విచారణ సమయంలో అతడిని భారత్‌కు అప్పగించే అవకాశాలున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తప్పుడు ఎల్‌వోయూలతో పీఎన్‌బీని నీరవ్ మోదీ మోసగించిన వైనం 2018 జనవరిలో వెలుగుచూసింది. దీంతో ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ దర్యాప్తు ప్రారంభించాయి. అయితే, అప్పటికే అతడు దేశం విడిచి పారిపోయాడు. ఈడీ అతడిని పరారైన ఆర్థిక నేరగాడిగా



ప్రకటించింది. నీరవ్ తమ దేశంలోనే నివసిస్తున్నాడని 2018 డిసెంబరులో బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు తెలియజేసింది. అతడిని అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేసింది. 2019 మార్చిలో నీరవ్‌ను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అతడిని భారత్‌కు అప్పగించడానికి 2021లో అప్పటి బ్రిటన్ హోం మంత్రి ప్రీతి పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీటిని సవాల్ చేస్తూ అతడు లండన్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నప్పటికీ కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం దరఖాస్తు చేసినా అన్నిసార్లు భంగపాటుకు గురయ్యాడు.

## నక్సల్స్‌తో చర్చల్లేవ్.. లొంగిపోండి..

**బస్తర్:** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. మావోయిస్టులను మార్చి 31, 2026 నాటికి నిర్మూలిస్తామని.. వారితో చర్చల ప్రసక్తే లేదంటూ బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తేల్చి చెప్పారు. మావోయిస్టులతో ఇక చర్చల ప్రసక్తే లేదన్న అమిత్ షా.. లొంగిపోవాల్సిందేనన్నారు. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని.. లొంగిపోయిన వారందరికీ పునరావాసం కల్పిస్తామంటూ అమిత్ షా పేర్కొన్నారు. శనివారం ఆయన 'బస్తర్ దసరా లోకోత్సవ్' కార్యక్రమంలో మాట్లాడుతూ.. మావోయిస్టులతో చర్చలు జరిపే అవసరం లేదని స్పష్టం చేశారు.



మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నాయి. బస్తర్ అభివృద్ధికి ప్రధాన అడ్డంకి నక్సలిజమే. బస్తర్ శాంతికి భంగం కలిగిస్తే భద్రతా బలగాలు తగిన రీతిలో సమాధానం చెబుతాయంటూ అమిత్ షా హెచ్చరించారు. ప్రధాని మోదీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ. 4 లక్షల కోట్లకు పైగా నిధులు ఇచ్చింది. మావోయిజం వల్ల తప్పుదారి పట్టినవారు హింసను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలంటూ అమిత్ షా పిలుపునిచ్చారు.

బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. 'కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు.

**స్వదేశీకి పట్టం కడితే..**

దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

## దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుంది



పాకిస్థాన్‌ను ఉద్దేశించి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుందని ఆయన గట్టిగా చెప్పారు. దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించామని అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్, ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అందుకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన JITO connect కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదని, కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారని రాజ్‌నాథ్ మండిపడ్డారు. తమ ప్రభుత్వం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని, సైన్యం జోలికిగానీ, సాధారణ పౌరుల జోలికిగానీ వెళ్లలేదని రాజ్‌నాథ్ చెప్పారు. మేం ఆ పని చేయాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము అలా చేయలేదని అన్నారు.

## అరేబియా సముద్రంలో పోర్టు నిర్మాణం కోసం పాక్ ప్రయత్నాలు!

**ఇంటర్నెట్‌డెస్క్:** అమెరికా- పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు ఇటీవల బలపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అరేబియా సముద్రంలో పోర్టు నిర్మాణంపై పాక్ అమెరికా అధికారులను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ ఇటీవల అగ్రరాజ్యం లో పర్యటించి సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఈ ప్రతిపాదనలు చేసినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం.. అరేబియా సముద్రంలో ఓడ రేవు నిర్మించే అంశం గురించి మునీర్ యూఎస్ అధికారుల ముందు ఉంచారు. దీంతో తమ దేశంలోని పాస్నీలో లభించే కీలక ఖనిజాల రవాణాకు దీన్ని ఉపయోగించవచ్చునేది పాక్ ఆలోచన. అఫ్గానిస్తాన్- ఇరాన్ సరిహద్దులో ఉన్న బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఈ పాస్నీ ఒక ఓడరేవు పట్టణం. మునీర్ వైట్‌హౌస్ పర్యటనకు ముందే ఆయన అడ్వైజర్లు యూఎస్ అధికారులతో ఈ విషయంపై చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే, అమెరికా సైనిక స్థావరాల కోసం మాత్రం ఈ ఓడరేవును ఉపయోగించుకోవడాన్ని పాక్ వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. దీనికి బదులుగా పశ్చిమ పాకిస్థాన్‌లోని ఖనిజాలు లభించే ప్రావిన్స్‌లకు టెర్మినల్‌ను అనుసంధానించే రైలు కారిడార్ అభివృద్ధికి నిధులు కోరినట్లు సమాచారం. ఈ టెర్మినల్ ప్రాజెక్టు గురించి అటు అమెరికా అధికారులు కానీ.. ఇటు పాక్ అధికారులు కానీ ఎవరు స్పందించలేదు.



### ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్‌మెంట్ మారదు..

# త్వరలోనే టెండర్లు

**చిట్యాల :** ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్‌మెంట్ మారదని, రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. శనివారం చిట్యాలలో మంత్రి మీడియాతో మాట్లాడారు. 2017- 18లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరించినట్లు తెలిపారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6 శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98 శాతం పైగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. 4 లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6 లేన్లుగా మార్చుకున్నట్లు తెలిపారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవపూర్ వయా భువనగిరి, చౌటుప్పల్ వరకు 161.518 కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందన్నారు. భూసేకరణ కోసం రూ.6 వేల కోట్లు ఖర్చు అవుతుండగా కేంద్రం, రాష్ట్రం చెరో సగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.3 వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామన్నారు. ఇప్పటికే పలుమార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశమై పనులు వేగవంతం చేసేలా మాట్లాడినట్లు చెప్పారు. ఉత్తర భాగం అలైన్‌మెంట్‌లో ఎలాంటి మార్పు ఉండదని, జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు.

**ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం విషయంలో ఆందోళన వద్దు**

రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం విషయంలో బాధిత రైతులు అనవసర ఆందోళన చెందొద్దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారంతోనే ముందుకు పోతామని భరోసా ఇచ్చారు. తాను రైతు బిడ్డనేనని..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా? త్వరలోనే ముఖ్యమంత్రితో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు ఆయన హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో, సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య



ప్రచారం చేస్తున్నారని రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం రూ.45 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందన్నారు. పలువురు అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు.

**ఫిబ్రవరిలో హైదరాబాద్- విజయవాడ హైవే 8 లేన్ల నిర్మాణ పనులు**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తి అని తన పేరు చెప్పి గౌరెల్లి %-% భద్రాచలం హైవే, ఎల్బీనగర్ %-% మల్కాపురం రోడ్డు జీఓ ఇచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్ %-% విజయవాడ హైవే 8 లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం కానున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అక్కర్లేదని, రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్‌మెంట్ విషయంలో పెద్ద వాళ్లకు ఒక న్యాయం, పేదవాళ్లకు మరొక న్యాయం ఉండదని, అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. "నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోను" అని మంత్రి కోమటిరెడ్డి పునరుద్ఘాటించారు.

**ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం డీపీఆర్ మాత్రమే అయింది**

చిట్యాల మండలం పెద్ద కాపర్తి శివారులోని హోటల్‌లో ట్రిపుల్ ఆర్ రైతులతో మంత్రి మాట్లాడుతూ.. ట్రిబుల్ ఆర్ సౌత్ పోర్షన్ కి డీపీఆర్ మాత్రమే అయిందని, ఎలాంటి అలైన్‌మెంట్ జరగలేదని స్పష్టం చేశారు. అలైన్‌మెంట్ అయినట్టు, రైతుల భూములు పోతున్నట్టు వివిధ పత్రికల్లో, సోషల్ మీడియాలో వచ్చినా అపోహలను ఎవరూ నమ్మొద్దన్నారు. డిసెంబర్‌లో అలైన్‌మెంట్ అయిన తర్వాత సీఎంతో మాట్లాడి, మంత్రులతో చర్చించి రైతులకు న్యాయం చేస్తానని తెలిపారు. ఆయా గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులతో గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతుల నిర్ణయాలు తీసుకుని వారిని ఒప్పించి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అలైన్‌మెంట్ ప్రకారం రోడ్డు పనుల్లో పెద్ద పెద్ద కంపెనీలు వచ్చినా, రాజకీయ నాయకుల భూములు వచ్చినా ఎలాంటి మార్పులు ఉండవన్నారు. దివిస్ కంపెనీ కోసం అలైన్‌మెంట్ మారుస్తున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలను నమ్మి రైతులు ఇబ్బందులు పడొద్దని మంత్రి పేర్కొన్నారు.

# ఇక ఉద్యోగాలే.. ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

క్యాలెండర్ ప్రకటిస్తే నిరుద్యోగులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇప్పుడు నోటిఫికేషన్ క్యాలెండర్ విడుదల చేస్తే ఎలాంటి న్యాయపరమైన చిక్కులు ఉండబోవని ఖాళీలు కూడా భారీగా ఉంటాయని చూస్తోంది. దాదాపు 30వేలకుపైగా ఖాళీలతో క్యాలెండర్ విడుదల అయ్యే ఛాన్స్ ఉందని అధికారులు చెబుతున్నారు. ఇందులో ఇరవై వేలకుపైగా ఉద్యోగాలకు ఆర్థిక శాఖ అనుమతి కూడా లభించినట్టు తెలుస్తోంది. మిగతా వాటికి అనుమతి వచ్చిన వెంటనే వాటితో క్యాలెండర్ విడుదలకానుంది.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అరవై వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసింది. ఇందులో ఉపాధ్యాయ, పోలీస్, వైద్య, విద్యుత్ శాఖలో ఉద్యోగాలు ఉన్నాయి. టీజీపీఎస్సీ ద్వారా కూడా నియామకాలు జరిపింది. ఇందులో గ్రూప్ -3 మినహా మిగతా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి అయ్యింది. వాటిని కూడా త్వరలోనే పూర్తి చేయాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కసరత్తు చేస్తోంది. గ్రూప్-1, గ్రూప్-2 నియామక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత దీన్ని చేపట్టనుంది. ఈ మూడు పరీక్షలను కామన్‌గా చాలా మంది అభ్యర్థులు రాసి ఉంటారు. అన్నింటిలో ఉత్తీర్ణత సాధించి ఉంటారు. అందుకే ముందు గ్రూప్-1, తర్వాత గ్రూప్ -2, అనంతరం గ్రూప్-3 నియామకాలు చేపడితే అభ్యర్థులు స్థాయి రీత్యా పోస్టులు ఎంపిక చేసుకుంటారు. అలా చేయకుంటే గ్రూప్-3 ఉద్యోగంలో జాయిన్ అయిన వ్యక్తికి గ్రూప్-1 వస్తే ఆ ఉద్యోగాన్ని వదిలేస్తాడు. దీని వల్ల ఆ పోస్టు ఖాళీ అవుతుంది. అలా కాకుండా ముందే గ్రూప్-1 భర్తీ ప్రక్రియ చేపడితే అందులో ఉద్యోగాలు రాని వ్యక్తి గ్రూప్-2 లేదా గ్రూప్-3 వచ్చి ఉంటే అందులో జాయిన్ అవుతారు. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న ఖాళీల భర్తీ ప్రక్రియ ఇప్పటికే ముగిసింది. ఇప్పుడు కొత్తగా ఏర్పడ్డ ఖాళీలను సేకరిస్తున్నారు. ఆయా శాఖల నుంచి వివరాలు తీసుకుంటున్నారు. వాటి ఆధారంగా ఆర్థిక శాఖ అనుమతులు పొందేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే 20 వేల ఉద్యోగాలకు ఆర్థిక శాఖ అనుమతి ఉంది. మరికొన్ని పోస్టులకు కూడా అనుమతి పొందిన తర్వాత అన్నింటిని క్యాలెండర్‌లో యాడ్ చేస్తారు. ఎప్పుడు ఏ నెలలో ఏ ఉద్యోగాలు భర్తీ చేయనున్నారో ఎన్ని రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి అవుతుందో ఆ క్యాలెండర్‌లో వివరంగా చెబుతారు. దీంతో నిరుద్యోగులు ప్రిపరేషన్ సులభమవుతుంది. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలు, క్యాలెండర్‌లో పెట్టాల్సిన పోస్టులపై ప్రత్యేక కమిటీ కసరత్తు చేస్తోంది. ప్రక్రియను వీలైన త్వరగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తోంది. వివిధ కారణాలతో కొందరు ఉద్యోగాల్లో చేరకపోవడంతో ఆ పోస్టులు బ్యాక్‌లాగ్‌లో పడ్డాయి. అలాంటి ఉద్యోగాలు నాలుగు వేల వరకు ఉన్నాయి. ఇందులో గురుకుల నియామక బోర్డు పరిధిలోనే సగం ఉన్నాయి. ఇవి కాకుండా టీజీపీఎస్సీ ద్వారా చేపట్టిన నియామకాల్లో కూడా వంద వరకు బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. ఇవి కాకుండా ఇప్పటికే వివిధ విభాగాల్లో ఖాళీలు గుర్తించారు. ఆర్టీసీ, మెడికల్ విభాగాల్లో పదివేలు, 12వేలకుపైగా పోలీసు శాఖలో ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి. అన్నింటికి ఆర్థిక శాఖ అనుమతి ఇస్తే త్వరలోనే నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుందని అధికారులు చెబుతున్నారు.

# రేవంత్‌పై ప్రశాంత్ కిషోర్ అక్కసు ఎందుకు

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తే ఒక అర్థం ఉంది. కేటీఆర్ విమర్శలు చేస్తే దానికో పరమార్థం ఉంది. హరీష్ రావు ఆరోపణలు చేస్తే దాని వెనుక ఒక కారణం ఉంది. కానీ రేవంత్ మీద ప్రశాంత్ కిషోర్ ఆరోపణలు చేయడం.. తీవ్రస్థాయిలో మండిపడడం.. అన్నిటికంటే మించి ఓడిస్తానని శపదాలు చేయడం నిజంగా తెలంగాణ, బీహార్ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.బీహార్ లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ అనే పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనకు మాత్రమే సాధ్యమైన రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. దీనికి తోడు జాతీయ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిలలో పాల్గొంటున్నారు. తాజాగా ఓ జాతీయ న్యూస్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయన మాట్లాడారు.బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ పోటీ చేస్తోంది. మేము ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించబోతున్నాం. అధికార పార్టీ మీద.. ప్రతిపక్ష పార్టీ మీద బీహార్ ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. అటువంటి వారికి మా పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉంది. కచ్చితంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం. బీహార్ రాష్ట్రంపై ఉన్న వలస



అనే ముద్రను చెరిపి వేస్తాం. మా వంతు అభివృద్ధిని చేసి చూపిస్తామని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు..ఇంటర్వ్యూ మధ్యలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు." బీహార్ ప్రజలను రేవంత్ కించపరిచి మాట్లాడారు. తెలంగాణ డిఎన్ఏ, బీహార్ రాష్ట్ర డిఎన్ఏ గురించి చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. అటువంటి వ్యక్తిని కచ్చితంగా ఓడించాలి. ఆయనను ఓడించడానికి నేను కచ్చితంగా తెలంగాణ వెళ్తాను. ఈ విషయంలో రాహుల్ గాంధీ అడ్డుపడినా ఒప్పుకోను. చివరికి నరేంద్ర మోడీ చెప్పినప్పటికీ వెనుకాడను. బీహార్ ప్రజల అస్తిత్వాన్ని దెబ్బ కొట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని" ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోలను గులాబీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులు విపరీతంగా సర్క్యులేట్ చేస్తున్నాయి. గతంలో ప్రశాంత్ కిషోర్ గులాబీ పార్టీకి పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన సలహాలను గులాబీ పార్టీ పట్టించుకోలేదు. పైగా మల్లన్న సాగర్, ఇతర ప్రాజెక్టులను ప్రశాంత్ కిషోర్ సందర్శించడం అప్పట్లో చర్చకు దారి తీసింది.

## ఎన్నికలపై పిటిషన్

-మొదటిపేజీ తరువాయి

బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం తెలంగాణ సర్కార్ కు షాక్ అనే చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తోందో.. అనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఫోకస్..

-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు.
అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం త్రి మెన్ కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి.

## రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను ప్రవేశపెట్టి అమలు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 100 కోట్లు విడుదల చేసి, న్యాయవాదులకు సమానంగా ఇన్సూరెన్స్ అందించాలి**

**బిజెపి తెలంగాణా లీగల్ సెల్ డిమాండ్**

**హైదరాబాద్ :** న్యాయవాదులపై జరుగుతున్న హత్యలు, దాడులు, ఇతర భద్రతా సమస్యల పరిష్కారంగా ప్రత్యేక న్యాయవాద రక్షణ చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని బిజెపి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ గోకుల్ రామారావు తెలిపారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో బార్ కౌన్సిల్ వాయిస్ చైర్మన్ కుంచ సునీల్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్, సుంకరి జర్దన్ గౌడ్, బిజెపి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్,గులారి మల్లేశం గౌడ్ లతో కలిసి మాట్లాడారు.మన దేశంలో దాదాపు 30 లక్షల మంది న్యాయవాదులు ఉన్నారు. వాళ్లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, న్యాయవాదులకూ వారి కుటుంబ సభ్యులకూ ప్రోత్సాహకరమైన ఇన్సూరెన్స్ ప్రణాళిక ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో న్యాయవాదుల కుటుంబాలకు బెనిఫిట్ జరుగనుందని తెలిపారు.ఇప్పటికే లా కమిషన్ రిపోర్ట్ పంపబడింది, రిపోర్ట్ అందగానే చట్టం పార్లమెంట్ లో ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త చట్టం ద్వారా న్యాయవాదుల భద్రత బలోపేతం అవుతుంది. ఇది శుభసూచకమన్నారు. గత 75 సంవత్సరాలలో జరగని విధంగా న్యాయవాదుల డిమాండ్స్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరఫున స్టేట్ బార్ కౌన్సిల్స్ ద్వారా ప్రతిపాదనలను, దేశవ్యాప్తంగా న్యాయవాదులకు సంబంధించిన సమస్యలను స్పష్టంగా వెల్లడించారన్నారు.బీమా / మెడికల్ ఇన్సూరెన్స్ త్వరలో అందరికీ లభిస్తుందని కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ చెప్పారని ఇది హర్షణీయమన్నారు.దేశంలో న్యాయవాదులపై పెరుగుతున్న దాడులను అరికట్టడానికి అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అవసరమని రిప్రజెంటేషన్ ఇచ్చామని తెలిపారు.. దీనికి కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లా కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే చట్టం అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారన్నారు.ఈ సమావేశం ద్వారా కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల భద్రత, ఆర్థిక సాయం, ప్రొటెక్షన్ చట్టం అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడానికి ముందడుగు వేసింది. ఇది న్యాయవాదులకు ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.అలాగే జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ పై కూడా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించామని తెలిపారు.కాన్స్టిట్యూషన్ సెవెంత్ షెడ్యూల్‌లో ఉన్న చట్టాలు స్టేట్ గవర్నమెంట్ ద్వారా తీసుకురావచ్చు. అయితే, ఆ అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటివరకు చట్టరూపం ఇవ్వలేదన్నారు. స్టేట్ గవర్నమెంట్ తక్షణమే అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను ప్రవేశపెట్టి అమలు చేయాలని బార్ కౌన్సిల్ మరియు బిజెపి తరపున డిమాండ్ చేసారు.లా కమిషన్ రిపోర్ట్ అందగానే, కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల కోసం ఆరోగ్య భద్రత, బీమా, డెత్ బెనిఫిట్‌లతో కూడిన ఇన్సూరెన్స్ స్కీమును రూపొందించి, వెంటనే అమలుకు యోచిస్తోంది. కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కూడా ఈ విషయాన్ని చెప్పారు.ఈ స్కీమ్ ద్వారా న్యాయవాదుల కుటుంబ సభ్యులు కూడా మేలు జరుగుతుందన్నారు.ప్రస్తుతం, 50,000 అడ్వకేట్లలో కేవలం సగానికి మాత్రమే స్టేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఇన్సూరెన్స్ ద్వారా అందుతోంది. మిగతా వారి రీన్యూవల్ లేదా కొత్తగా కవర్ చేయడం జరగడంలేదన్నారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 100 కోట్లు విడుదల చేసి, న్యాయవాదులకు సమానంగా ఇన్సూరెన్స్ అందించాలి. హైకోర్ట్, డిస్ట్రిక్ట్ కోర్ట్స్, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్‌లోని స్టాండింగ్ కౌన్సిల్స్ తక్షణమే అపాయింట్ చేస్తామని కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ హామీ ఇచ్చారని తెలిపారు.ప్రస్తుతం న్యాయవాదుల ఫీజులు తక్కువగా ఉండటం వల్ల సమస్యలు ఉన్నాయి. కొత్త ఫీ స్ట్రక్చర్‌ను పెంచి, న్యాయవాదులకు సరైన రివార్డింగ్ కల్పిస్తామని మంత్రి స్పష్టంగా తెలిపారన్నారు.డెపార్ట్‌మెంట్ రికవరీ ట్రిబ్యునల్ అప్లికేషన్ తో కొత్తగా ఏర్పాటు అయిన డెప్ట్ రికవరీ ట్రిబ్యునల్‌కు అప్పిలేట్ ట్రిబ్యునల్ కోల్‌కత్తా కాకుండా, హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారని తెలిపారు.ప్రస్తుత సౌకర్యాలు తక్కువగా ఉండి పార్కింగ్ ససమస్యలు ఉన్నందున సెంట్రల్ గవర్నమెంట్ భవనాల్లో కవాడిగూడకు షిఫ్ట్ చేస్తారని అర్జున్ రామ్ మేఘ్వాల్ చెప్పారని తెలిపారు.కంపెనీ అపిలేట్ ట్రిబ్యునల్ చెన్నైలో ఉండటం వల్ల ఇబ్బందులు ఉంటున్నాయి. భవిష్యత్తులో దీనిని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి, న్యాయవాదులు చెన్నైకి వెళ్లకుండా అన్ని కేసులు నిర్వహించగలుగుతారని హామీ ఇచ్చారన్నారు.ఈ హామీలు త్వరగా అమలు చేస్తామని కేంద్ర మంత్రి తెలిపినట్లు ఆయన తెలిపారు. న్యాయవాదులు మరియు వారి కుటుంబ సభ్యులు, అన్ని సౌకర్యాలు, భద్రత మరియు ప్రోత్సాహాలు పొందాలని కోరారు.బీజేపీ లీగల్ సెల్ తరపున ఈ హామీలను అందరికీ తెలియజేస్తున్నాం, న్యాయవాదుల పట్ల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలకు న్యాయవాదుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## బ్రేకులు ఫెయిలయి

## కార్లను ఢీకొన్న కంటైనర్

**రంగారెడ్డి :** బ్రెక్ ఫెయిల్ కావడంతో పక్కనే ఉన్న రహదారి రేలింగ్ ను మరో రెండు కార్లను డికొట్టి పక్కనే ఉన్న కంపౌండ్ వాల్ లోకి కంటైనర్ దూసుకెళ్లింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దిశ సంఘటనా స్థలంలో చోటు చేసుకుంది. ఘటనా స్థలంలో హోటల్స్ ఉండడంతో జనాల రాకపోకలు కొనసాగుతాయి. అయితే, కంటైనర్ ఆగిపోవడంలో పెను ప్రమాదం తప్పింది. గచ్చిబౌలి వెళ్ళేందు బస్సుల కొసం అక్కడే వేచిచూస్తున్న జనాలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ప్రమాదానికి కారకుడైన కంటెనర్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం సేవించి కంటెనర్ నడుపుతున్నాడా? లేదంటే బ్రెక్ ఫేల్యూర్ కావడంతో ప్రమాదం జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## కన్నతల్లిని కడతేర్చిన కొడుకు

**రంగారెడ్డి :** సుత్తెతో తలపై మోది కన్నతల్లిని కొడుకే హతమార్చిన ఘటన రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో జరిగింది. మద్యంమత్తులో శ్రీకాంత్(32) కన్న తల్లి ఐల్లమ్మ ను కడతేర్చాడు. సుత్తెతో తలపై మోది,పదునైనా సీకుతో మెడలో పొడిచి చంపాడు. రక్తపు మడుగులో పడిఉన్న మానుపాటి ఐల్లమ్మ (50)ను హాస్పటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మద్యానికి బానిసై తరుచు తల్లిని డబ్బులు ఇవ్వాలని వేదింపులు ఈ క్రమంలోనే తల్లిపై దాడి జరిపాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంపాదకీయం

# విద్య పరిరక్షణ అందరి బాధ్యత

ఏటా అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకొనే సంప్రదాయం 1994లో ప్రారంభమైంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం 5 అక్టోబర్, 1966 నాటిది. ఉపాధ్యాయులను మరియు వారి వృత్తిని ప్రభావితం చేసే సమస్యలను విశ్లేషించడానికి ఫ్రాన్స్‌లోని పారిస్ లోని ఉపాధ్యాయుల స్థితిగతులపై ప్రత్యేక ఇంటర్ గవర్నమెంటల్ సమావేశం ఏర్పాటు చేయబడింది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని అంతర్జాతీయంగా గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా జరుపు కోవాలని ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ (ఇఐ) (ప్రపంచవ్యాప్తంగా విద్యా నిపుణులను సూచించే గ్లోబల్ యూనియన్ ఫెడరేషన్) సూచించింది. 100 కి పైగా దేశాలు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ మరియు దాని 401 సభ్య సంస్థల ప్రయత్నాలు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయడానికి మరియు దాని గుర్తింపుకు దోహద పడ్డాయి. అక్టోబర్ 5 ప్రపంచ పిల్లలకు విద్యను అందించడంలో బోధనా వృత్తి చేసిన కృషిని గుర్తు చేస్తుంది. ఉపాధ్యాయ దినోత్సవం వాస్తవానికి మన జీవితంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న కష్టాలను, సవాళ్లను మరియు అసమానమైన పాత్రను గుర్తించే వేడుక భావి తరాలకు విద్యా ప్రణాళికలు ఎలా ఉండాలనే అంశంపై ఉపాధ్యాయుల మద్దతు కూడగట్టేందుకు విద్యాలయాలలో వేడుకగా దీన్ని నిర్వహిస్తున్నారు. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రధాన లక్ష్యం 'విశ్వ వ్యాప్తంగా ఉన్న విద్యా వేత్తలను ప్రశంసించడం వారి నైపుణ్యాలను అంచనావేయడం, వాటిని మెరుగు పరచడం'. బోధనకు సంబంధించిన సమస్యలను చర్చించు కోవడానికి దీన్ని ఒక అవకాశంగా పరిగణి స్తున్నారు. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యా యులను అధికంగా తయారు చేయలేక పోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యా యుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశం లోనే ఉన్నట్లు వెల్లడైంది. 'ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో అక్టోబర్ 5వ తేదీని 'వరల్డ్ టీచర్స్ డే'గా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వా మిత్రుడు, సాందీపుడు, పరశు రాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణా చార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్టపతిగా పదవీకాలం ముగియ గానే చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు'శబ్దంధకారే స్సాత్/ 'రు'శబ్దంతి నిరోధతః, అంధకార నిరోధితం/ గురురీత్య బిదీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ద గలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యా యులు గుర్తుంచు కోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఇందుకు ఉదాహరణ లుగా శ్రీరాముడు- విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు- సాందీపుడు, శివాజీ- సమర్థ రామదాసు, వివేకానంద- రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు. మాతృదేవోభవ- పితృదేవోభవ- ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దు తున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహిం చాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషిచేయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 'మార్చలేని గతాన్ని గురించి ఆలోచించవద్దు.. చేతిలోఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు' అనేవారు. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారుచేసే విధంగా విద్యాలక్ష్యం వుండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారి పోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణ బద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. కోవిడ్ 19 మహమ్మారి ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా విద్యావ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లకు ఊతమిస్తున్నది. ఇప్పుడు గతంలో కంటే, విద్యా హక్కును పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులతో కలిసి పనిచేయాలి. ఉపాధ్యాయ లోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించ డానికి, వెనక బడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, పాఠశాలలను తిరిచునందున అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయుల కృషి పరంగా ఇది చాలా కీలక సమయం. విద్య యొక్క భవిష్యత్తును మరియు బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం..

# అలుపెరుగని కమ్యూనిస్టు యోధుడు

యజుర్వేద శాఖీయులు అయినపేరేప వంశజులు శ్రీకాకుళానికి ఇరవై కిలోమీటర్ల దూరంలోని పేరేప గ్రామ పరిసరాలలో పురోహితులుగా కాక, దేవాలయ ప్రతిష్ఠలు, కళ్యాణాలు చేయించే వేద పండితులుగా పేరెన్నిక గన్నారు. అలాంటి సనాతన వైదిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, పక్కా కమ్యూనిస్టుగా పేరొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు పేరేప మృత్యుంజయుడు. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆ త్యాగమూర్తి జయంతి సందర్భంగా, లభ్యం అవుతున్న సమాచారం ఆధారంగా గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం. పేరేప మృత్యుంజయుడు (అక్టోబర్ 5, 1914 - మే 16, 1950) భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో పేరేప వెంకట సుబ్బయ్య, మహా లక్ష్మిలకు 1914, అక్టోబర్ 5 న జన్మించారు. ఆచంటలో మాధ్యమిక పాఠశాల చదువయ్యాక ధవళేశ్వరం వెళ్లి మేనమామ మొక్కపాటి శేషయ్య ఇంట్లో ఉంటూ రాజమండ్రి ప్రభుత్వ మోడల్ సెకండరీ స్కూలులో చదివి, చదువయ్యాక (1933-34లో) పి.డబ్ల్యు.డిలో రోజు కూలికి మేస్త్రీగా పని చేశారు. 1925 ప్రాంతంలో భానుమతి (1917)ని వివాహ మాడారు. 1936 లో నెక్కంటి నరసింహారావు, మీరా లతో పాటు కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు. బస్సు డ్రైవరుగా పనిచేస్తున్న మీరాతో పాటు బస్సు కార్మికులను సంఘటిత పరచే కార్యక్రమం చేపట్టారు. 1941-42 ప్రాంతంలో యంవియన్ కపర్దీని కూడా మోటారు కార్మిక సంఘ నిర్మాణంలో పాల్గొనేందుకు ప్రోత్సహించారు. 1937-39 కాలంలో కాళీపట్నం రైతుల పోరాటానికి నాయకత్వం వహించిన అల్లూరి సత్య నారాయణ రాజు, ఉద్దరాజు రామం లతో కలిశారు. 1940-42 కాలంలో చినమల్లం గ్రామం వద్ద 60- 70 మంది పార్టీ కార్యకర్తలకు మృత్యుం జయుడు ప్రిన్సిపాలుగా నిర్వహించిన శిక్షణా శిబిరంలో సైద్ధాంతిక శిక్షణతో బాటు, ఇందుకూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో కొంత మిలటరీ శిక్షణ కూడా యిచ్చారు. మృత్యుం జయుడు... వ్యవసాయ కూలీలతో ఆచంట నుంచి నరసాపురం తహశీల్దారు కార్యాలయానికి 1940లో ఆకలి యాత్ర నిర్వహించారు. 1940-42 మధ్య కొంత కాలం ఆయన జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఏలూరులో జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచి వారు ఆయనను అరెస్టు చేసి, స్థానిక జిల్లా సబ్ జైలులో 15 రోజులు రిమాండులో వుంచారు. 1944 - 45లో జైలు నుంచి విడుదల అయినాక పాలకొల్లులో కాపురం పెట్టారు. నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా వుంటూ, జిల్లా ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా ఉన్నారు. అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామ మూర్తి, చలం మొదలగు కళాకారులను ప్రజానాట్య మండలిలోకి తెచ్చింది మృత్యుంజయుడే. నెక్కల పూడి సుబ్బాయమ్మ గారితో కలిసి అన్నా చెల్లెలు పాట (బెంగాలులో కరువు) వేదికల మీద పాడే వారు. చావుకు వెరవకురా అన్న పాట తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ తదితరులు చెపుతుండే వారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య లతో పాటు, ప్రత్యేకంగా తెలంగాణ పోరాటానికి సహాయం కూడ గట్టడానికి పి.సి.జోషి, పుచ్చలపల్లి సుందరయ్యలు వచ్చి ఆయనతో చర్చలు జరిపారు. మృత్యుంజయుడు నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా, జిల్లా ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా వున్నారు. రెండవ ప్రపంచ యుద్ధపు చివరి రోజుల్లో బెంగాల్ లో భీకరమైన కరువు, తెలంగాణ రైతాంగ పోరాటం నేపథ్యంలో నిత్యావసర వస్తువుల కటకట, దొంగ నిల్వలు, దొంగ రవాణా నివారణకు కృషి చేస్తూ, ఆకలి యాత్రలు నిర్వహించారు. బెంగాలు కరువు, తెలంగాణ పోరాటం గురించి అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామమూర్తి, చలం మొదలగు కళాకారులతో కలిసి, ప్రజానాట్య మండలి ప్రదర్శనలు ఇచ్చేవారు. నెక్కల పూడి సుబ్బాయమ్మతో కలిసి "అన్నా చెల్లెలు" పాట (బెంగాలులో కరువుకు సం బంధించి) వేదికల మీద పాడే వారు. "చావుకు వెరవ కురా" అన్న పాట వేదికల నుంచి గంభీర స్వరంతో పాడడమే కాక, తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ చెప్పేవారు. నిజంగా జీవితంలో కూడా ఆయన "చావుకి వెరవని" వ్యక్తి. 1945-46లో పాల కొల్లులో మునిసిపల్ కార్మికుల సమ్మె జయప్రదంగా జరగతంలో ఆయన పాత్ర ఉంది. 1946లోనే సాధారణ ఎన్నికలు జరిగిన క్రమంలో, పార్టీ అభ్యర్థి తరఫున పోలింగు ఏజెంటుగా మోటారు సైకిలు మీద నరసాపురం అసెంబ్లీ నియో జకవర్గం అంతా తిరిగారు. భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య తెలంగాణ పోరాటానికి సహాయం కూడగట్టడానికి వెళ్ళిన సందరంగంలో పెద్ద బహిరంగ సభ జరిగింది. ఆ తర్వాత, పి.సి.జోషి, పి.సుందరయ్యలు ప్రత్యేకంగా ఆయనతో చర్చలు జరిపారు. అంతకుముందు "ప్రజాశక్తి" వార పత్రిక, ద్వైవార పత్రికానున్న సందర్భంగా విరాళాలకి ప్రకటన వచ్చింది. ఆయన తనకి పెళ్లికి అత్తవారిచ్చిన వెండి మరచెంబు, కంచం అమ్మి పంపించారు. 1946లోనే మళ్లీ రహస్య జీవితం మొదలయింది. 1948లో గాంధీజీ హత్య తర్వాత మళ్లీ కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం జరిగింది. విజయవాడలో కమ్యూనిస్టు, ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తల మధ్య ఘర్షణలు జరగగా, అరెస్టు అయి కైకలూరు సబ్ జైలులో దాదాపు 3 నెలలున్నాక తప్పించుకొని మళ్ళీ రహస్య జీవితంలోకి వెళ్ళారు. 1948లో పోలీసు చర్య తర్వాత తెలంగాణ లోనే కాక వెన్నుదన్నుగా వున్న కోస్తా ఆంధ్ర జిల్లాలలోనూ కమ్యూనిస్టు శ్రేణులు ఆత్మరక్షణ చేసుకొనే స్థితిలో పడ్డాయి. పార్టీ ఆదేశం ప్రకారం కామ్రేడ్స్ ఇతర ప్రాంతాలకి తరలి వెళ్ళారు. మృత్యుంజయుడు, సంకు అప్పారావు, మరి కొందరు, ఒరిస్సా వెళ్లేందుకు రాజమండ్రిలో ఒక రహస్య స్థావరానికి చేరారు. ఇంతలో స్థావరం యిచ్చిన వ్యక్తి ప్రభుత్వం యిచ్చే పారితోషికానికి ఆశపడి పోలీసులకి ఆచూకీ యిచ్చాడు. సుందరయ్య 'వీర తెలంగాణ విప్లవ పోరాటం- గుణపాఠాలు" ప్రకారం మిగతా వారిని పంపించి ఆయన ఖమ్మం ప్రాంతంలో పోరాట శ్రేణుల్లో చేరవలసి వచ్చింది. పట్టుబడిన వారందరూ చిత్ర హింసలకి గురయ్యారు. మృత్యుం జయుడు పట్టుబడిన కబురు తెలిసి అందరూ స్థావరం మార్చుకున్నారు."మా స్థావరం ఆయనకు తెలుసు, వచ్చి మమల్ని కలుసుకోవలసి వుంది. ఆయన ఆ బాధలు భరించినందువల్ల మే బతికిపోయాం" అని రాజేశ్వరరావు, సుందరయ్య చెప్పేవారు. 1950 మే 16 బొమ్మూ రు మొట్ట దగ్గర చనిపోయినట్లు పత్రికల సమాచారం ఇచ్చాయి. కాల్చిన యస్.ఐ తనికెల సుబ్బారావు రిటైరైన తర్వాత... ఫొటోగ్రాఫర్ భూషణ్‌ను కలిసి, కానిస్టేబుళ్ళు మృత్యుంజయుని కాల్చడానికి నిరాకరించగా తాను కాల్చవలసి వచ్చిందని, ఆఖరి గుండు పేల్చే వరకూ ఆయన జయజయ నినాదాలు చేస్తూ నిలబడి వున్నారని చెప్పినట్లు సమాచారం. అప్పటి సహచరులు, కొరియరులు ఎందరో తమ పిల్లలకు మృత్యుంజయుడు అని పేరు పెట్టు కున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర రిక్షా కార్మికులు తమ కాలనీకి మృత్యుంజయ నగర్ అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపు రంలో "మృత్యుంజయ నగర్ కాలనీ", గ్రంథాలయం ఏర్పడ్డాయి.

# గురు: సాక్షాత్ పరబ్రహ్మ

సామాన్య మానవుడు ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చగల ధీర మేధావి గురువు. తొలి అక్షరం దిద్దించడం, వ్యక్తిత్వ వక్రగుణాలను సవరిస్తూ, సన్మార్గాలను చూపుతూ, అత్యున్నత స్థాయికి ఎదిగే వరకు మన వెంట నిడిచి, వెన్నెముకలా నిలిచి, నిరాశలో ఆశల విత్తులు నాటుతూ, కొవ్వత్తిలా తను కరిగిపోతూ రేపటి తరానికి దారి దీపంగా నిలుస్తూ, తడబడినపుడు ఊత కర్రగా మారగల మహోన్నత దైవ రూపం, నడిచే ఆదర్శాల నిధి గురువు మాత్రమే. పాఠ్యాంశాలను బోధిస్తూ, వెన్నుతట్టి నడక, నడతల్ని నేర్పుతూ, జ్ఞానోదయాన్ని కలిగించగల నిస్వార్థ జీవి ఉపాధ్యాయుడు. ఢిల్లీకి రాజైన సద్గురువుకు పాదాభివందనం చేసేది భాధ్యతగల శిష్టయుడే. పెరిగే మొక్కకు ఊత కర్ర ఉపాధ్యాయుడు. భగవంతుడితో భక్తుడి సంబంధం లాంటిదే గురు శిష్యుల పరమ పవిత్ర సంబంధం. గురువులు సృష్టి కర్త వంటి వారు. విద్యార్థికి జ్ఞానాన్ని అందించి, కొత్త విషయాలను నేర్పించే పాత్రను పోషిస్తారు. గురువు మార్గ నిర్దేశనం చేస్తూ, మోక్షం వైపు నడిపిస్తారు. గురువు పరంధాముడు, అజ్ఞాన చీకట్లను చిదిమేసి జ్ఞానోదయం కలిగించే వారు. గురువు పరివర్తకుడు, భవిష్యత్తు తీర్చిదిద్దే మేధావి. ప్రపంచవ్యాప్తంగా 94 మిలియన్లకు పైగా ఉపాధ్యాయుడు భావితరాలకా నిర్మించడంలో నిమగ్నం అవుతున్నారు. ఉపాధ్యాయుడు రేపటి తరం నిర్మాతలు. తరగతి గదుల్లోనే జాతి నిర్మాణం జరుగుతుంది. గురువుకను నమ్మిన శిష్యుడికి ఎదురుండదు. గురువు ప్రాధాన్యాన్ని గుర్తించిన యునెస్కో సంస్థ ప్రతి ఏట 05 అక్టోబర్ రోజు "ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం (వరల్డ్ టీచర్స్ డే)"గా 1966 నుంచి పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ ఇతివృత్తంగా "ఉపాధ్యాయుల అభిప్రాయాలకు విలువ ఇద్దాం : సరికొత్త విద్యా ఒప్పందం దిశ వైపు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. విజ్ఞానం, లోక జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, వివేకం, విద్యాబుద్ధులు, శాస్త్రీయ దృక్పథం, మంచి అలవాట్లు, ప్రేరణ కల్పించడం, పొరపాట్లను నిర్దయగా సవరించడం, కెరీర్ నిర్మించడం లాంటి బహుముఖీల లక్ష్యాలను మదిలో నింపుకొని తమ విధులను సక్రమంగా, పవిత్రంగా నిర్వహించే గురువులు శిష్యుల దృష్టిలో బ్రహ్మ సమానులే. పుస్తకాల్లో పాఠాలను మాత్రమే బోధించే వారు సాధారణ ఉపాధ్యాయులు. పాఠ్యాంశాలతో పాటు హృదయపూర్వకంగా విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే మహాముభావులు మాత్రమే సద్గురువులు. పిల్లల్లో దయ, కరుణ, ఉత్సుకత, ధైర్యం, ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ అనబడే విత్తులు నాటి నీడనిచ్చే మహా వృక్షాలుగా మార్చగల మహోన్నతులు సద్గురువులు. ఓపిక, బేషరతు త్యాగాల ప్రతిరూపం ఉపాధ్యాయులు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం వేదికగా మన గురువులకు కృతజ్ఞతలు తెలపడం, వారి దీవెనలు పొందడం, వారిని మనస్ఫూర్తిగా సన్మానించడం, సుదూర ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రేమపూర్వకంగా ఉత్తరాలు రాయడం, విద్యాలయాల్లో సెల్ఫ్ గవర్నమెంటు డే పాటించడం, వారి సేవలను కొనియాడడం, విద్యాలయాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటి పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. నిస్వార్థ ప్రేమ, గౌరవం, కృతజ్ఞతలను తెలుపడానికి ఈ వేదిక ఎంతగానో ఉపకరిస్తుందని గమనించాలి. కంచే చేనును మెసినట్లు, నేటి ఉపాధ్యాయుల్లో కొందరు విధులను నిర్లక్ష్యం చేయడం, విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించడం, విధి నిర్వహణలో ఆల్కహాల్ సేవించడం, కాలక్షేపం కోసం ఉద్యోగం చేయడం, అభ్యంతరకరంగా ప్రవర్తించడం అత్యంత విచారకరం. అన్ని వృత్తుల మేధావులను తయారు చేసే సర్వ సాధారణ వ్యక్తులు గురువులే అని మనకు తెలుసు. గురు బోధనలు మన జీవితాంతం మన వెంట వస్తాయి. విద్య అనే శక్తివంతమైన ఆయుధంతో ప్రపంచాన్ని సర్వాంగ సుందర ప్రదేశంగా మార్చవచ్చు. ఆవిష్కరణలు, సృజన ఆలోచనలు, స్ఫూర్తి రగల్చడం, సానుకూల మార్పులకు ఉత్ప్రేరకంగా పని చేసేది ఉపాధ్యాయుడు మాత్రమే. ప్రతి విజేత వెనుక ఉపాధ్యాయుడి అదృశ్య హస్తం ఉంటుంది. రేపటి తరం నిర్మాతలుగా నేటి ఉపాధ్యాయులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి డిజిటల్-ఏఐ తరగతి గదుల్లో సాంప్రదాయంతో బోధనలు చేయడానికి ముందుకు రావాలని, ప్రతి విద్యార్థిని బాధ్యతగల పౌరులుగా మార్చడానికి కృషి చేయాలని కోరుకుందాం. గురుః బ్రహ్మ గురుః విష్ణు గురు దేవో మహేశ్వరః / గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః

# దారి తప్పిన బాల్యం...

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర హత్య కేసు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల విచారణలో ఈ హత్య కేసుకు సంబంధించిన కొన్ని నివ్వెరపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. 14 ఏళ్ల బాలుడు క్రికెట్ బ్యాట్ కోసం సహస్రను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. పదవ తరగతి కూడా పూర్తికాని 14 ఏళ్ల బాలుడు 11 ఏళ్ళ అమ్మాయిని అతి కిరాతకంగా హత్య చేయడం ఏంటి? ఇంతటి దారుణానికి ఒడిగట్టడానికి గల కారణాలేంటనే ప్రశ్నలు అందరి మదిలో తలెత్తుతున్నాయి. బాలుడు క్రికెట్ బ్యాట్ దొంగతనం కోసం పక్కా ప్రణాళికతో అవసరమైతే హత్య చేయడానికైనా వెనకాడ కూడదన్న ఉద్దేశంతో ముందుగానే తన ప్రణాళికను స్క్రిప్ట్ రూపంలో రాసుకుని దొంగతనానికి పాల్పడిన సంఘటన ప్రతి ఒక్కరికి ఆశ్చర్యం కలిగించేలా చేసింది. 14 ఏళ్ల బాలుడికి స్క్రిప్ట్ రాసుకుని దొంగతనం చేయాలనే ఆలోచన ఎక్కడి నుండి వచ్చింది అంటే ఇది క్రైమ్ సంబంధిత వీడియోల ప్రభావమే అని చెప్పాలి. అంతే తప్ప ఏ తల్లిదండ్రులు ఇలాంటి దారుణాలు చేయమని తమ పిల్లలకు చెప్పరు. మరి క్రైమ్ సంబంధించిన వీడియోలు యూట్యూబ్‌లో లభ్యమవుతున్నాయంటే తప్పు ఎవరిది అనే విషయంపై కూడా చర్చించాల్సిన అవసరం ఉంది. గతంలో క్రైమ్‌కి సంబంధించిన సినిమాలు కట్టడి చేయాలని విమర్శలు వెల్లువెత్తాయి. కానీ అందుకు సెన్సార్ బోర్డు చర్యలను సమర్థించుకుంటూ మానవ సమాజంలో నేరాలపై అవగాహన తీసుకురావడానికి మాత్రమే ఇలాంటి చిత్రాలు తయారు చేస్తున్నామని



సమాధానమిచ్చారు. అంతేకాకుండా మంచి సినిమాలతో పాటు, క్రైమ్ సంబంధిత సినిమాలు కూడా చేస్తుంటే మరి మంచి సినిమాల ద్వారా ఎందుకు ప్రభావితం కావడంలేదన్న విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. ఏది ఏమైనా క్రైమ్ సంబంధిత వీడియోలు కట్టడి చేయడం ద్వారానే ఇలాంటి దుశ్చర్యల కట్టడి సాధ్యమనేది ముమ్మాటికీ నిజం. మొబైల్ ఫోన్ ఇప్పటి పిల్లల జీవితంలో భాగం అయిపోయింది. పెద్దలకు మాత్రమే కాకుండా పిల్లలు కూడా మొబైల్ ఫోన్‌కి వ్యసనపరులుగా మారుతున్నారు. ప్రస్తుతం భార్యాభర్తలిద్దరూ పని చేయనిదే ఇల్లు గడవని పరిస్థితి. ఈ హడావుడి బతుకుల్లో పిల్లలు ఏం చేస్తున్నారో పట్టించుకునే తీరిక, ఓపిక తల్లిదండ్రులకు ఉండట్లేదు. మరికొందరి తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్‌పోన్లు మొదలు అడిగిందల్లా కొనిచ్చి అతి గారాబం చేస్తున్నారు. గత సంవత్సరం నంద్యాల జిల్లాలో తొమ్మిదేళ్ల బాలికపై ముగ్గురు అబ్బాయిలు అత్యాచారం చేసి, ఆపై ఆమెను హత్య చేశారు. ఇంటర్నెట్‌లో అశ్లీల వీడియోలు చూసే ఉత్సాహంలో తాము ఈ నేరానికి పాల్పడ్డామని వారు చెప్పారు. ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన పిల్లల్లో దుష్ట ప్రవృత్తి ప్రబలంగా ఉందనేది అక్షర సత్యం, కానీ ఆ పాపం ఎవరిది తల్లిదండ్రులదే. ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం 2016లో దేశవ్యాప్తంగా ఆయా నేరాల్లో పట్టుబడిన మైనర్లు 32.5శాతం మంది ఉండగా 2022 నాటికి పట్టుబడిన మైనర్ల సంఖ్య దాదాపు యాభై శాతానికి పెరిగింది. ఒక్క ఢిల్లీలోనే హత్యలతో ప్రమేయం ఉన్న మైనర్ల సంఖ్య 2014-24 మధ్య 8. 7 శాతం నుంచి 26. 78 శాతానికి పెరిగిందంటే రాబోవు రోజుల్లో దేశ భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆందోళన చెందాల్సిన పరిస్థితి. ఈ అంశాలపై విస్తృత చర్చ జరిగితేనే మార్పు కొంతమేరకు సాధ్యం అనే విషయాన్ని పాలకులు, తల్లిదండ్రులు, సభ్య సమాజం గమనించి అందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఉపక్రమించాలి.

# భక్తిశ్రద్ధలతో దుర్గాభవాని మాత నిమజ్జనం

**అందోల్,అక్టోబర్04(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ లో లక్ష్మిదేవి మందిరంలో గల అమ్మవారి శోభ యాత్ర భక్తి శ్రద్దలతో నూత్యాలు చేస్కుంటూ 11 రోజులు కఠోర దీక్షలో సైతం ఉండి అట పాటలతో సోదరిమనుల నూత్యాలు భక్తి పాటలు కోలాటలతో శోభ యాత్ర బాజా బజంత్రిలతో అంగరంగ వైభావంగ నిర్వహించారు.దుర్గమ్మ వారిని పురావిధుల గుండా భారీ ఊరేగింపుతో కాలనీ వాసులు,గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలోని ప్రతి దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించి అంగరంగ వైభావంగ శోభ యాత్ర కొనసాగించారు. ఈకార్యక్రమానికి దగ్గరుండి సహకరించిన గ్రామ పెద్దలకు అలాగే సహాయ సహకారాలు అందించిన దాతలకు,అన్ని ఏర్పాట్లను చుసిన ప్రభూ పంతులుకు చెన్ వీరయ్యస్వామికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో లక్ష్మిదేవి మందిరం మహాలక్ష్మి ఆలయం





కమిటీ సభ్యులు మోటికేనారాయణ రుద్రారం సురేష్.ముద్దెల్ల బీరప్ప.రుద్రారం బక్కప్ప మట్టూర్ నరేష్,మొటికే పాండు,బూమనోళ్ల మోహన్, బుర్రెమొల్లనాని అవుసలి నవీన్. మహాలక్ష్మి ఆలయం కమిటీ మోటీకే నారాయణ రుద్రారం సురేష్.ముద్దెల్ల బీరప్ప రుద్రారం బక్కప్ప మట్టూర్ నరేష్, కంజామల్పూర్ కిరణ్,మొటికే పాండు బూమనోళ్ల మోహన్ బుర్రెమొల్లనాని అవుసలి నవీన్,గడ్డమీది సిద్ధు,రుద్రారం వెంకటేశం గారెల నర్సింహ రుద్రారం సత్యనారాయణ ముద్దెళ్ల భాస్కర్, అవుటి నరేష్ బుడుబుడుకల కాశీనాథ్, కోవూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంది..

**ప్రజావాణి కార్యక్రమం రద్దు.**

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్..**



**నారాయణపేట,అక్టోబర్04(సూర్యరేఖ)** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని జెడ్పిటిసి ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావు దసరా శుభాకాంక్షలు తెలిపిన పట్లూరి రఘు..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 04(సూర్యరేఖ)** విజయ దశమి పర్వదినంను పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ అధ్యక్షులు పట్లూరి రఘు పార్టీ శ్రేణులతో కలసి భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ...ఈ విజయ దశమి మరెన్నో విజయాలను అందించాలని అందరి కోరికలు నెరవేరాలని అమ్మవారిని మనసారా ప్రార్థించానని తెలిపారు.తెలంగాణకు మళ్ళీ మంచిరోజులు వస్తాయని,కేసీఆర్ నాయకత్వంలోనే ఈ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు.

## ఈనెల 6న ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు సత్వర పూర్తి చేయాలి

**సిపిఎం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు..**

**ఉప్పల్,అక్టోబర్04(సూర్యరేఖ)** ఉప్పల్ నుండి నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ఫ్లై ఓవర్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ఈనెల 6వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు మేడ్చల్ జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఉప్పల్ సర్కిల్ సిపిఎం కార్యదర్శి జే.వెంకన్న తెలిపారు.ఈ దీక్షలను సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ...సంవత్సరాలు గడుస్తున్నా పనులు పూర్తి చేయకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి



వహిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎలివేటెడ్ కారిడార్ పనుల పూర్తి చేయకపోవడం వల్ల వాహనదారులు ప్రజలు అనునిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దీక్షలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గెలుపు గుర్రాల కోసం ప్రధాన పార్టీల కసరత్తు..?

**ఎవరి వ్యూహాలు వారివే..?**

**కొల్చారం,అక్టోబర్04(సూర్యరేఖ)**స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ రావడంతో పల్లెల్లో ఎన్నికల సందడినెలకొంది.ఆశావాహులు రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీకి సిద్ధమ వుతున్నారు.ఈ ఎన్నికలకు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు. పార్టీలకు అతీతంగా జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలను గెలుచుకుని జెడ్పి,ఎంపీపీ పీఠాలను కైవసం చేసుకోవాలని వ్యూహాలు రచిస్తున్నారు.



**-చేసింది చెప్పాలని కాంగ్రెస్ పార్టీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారెంటీలతో రూపొం దించిన పథకంలో భాగంగా రైతు భరోసా సన్నబియ్యం బోనస్,మహిళలకు ఉచిత ప్రయాణం ఇందిరమ్మ ఇల్లు,గృహజ్యోతి,చేయూత ప్రభు త్వం తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రభుత్వం చూస్తుంది ఎమ్మెల్యే పార్టీ నేతలకు మార్గదర్శకాలు చేయనున్నారు.

**- సాధ్యమైనన్ని గెలవాలి భారతీయ జనతాపార్టీ**

భారతీయ జనతా పార్టీ సాధ్యమైనంత ఎక్కువ స్థానాలు గెలవాలని చూస్తుంది.పార్టీ పెద్ద నేతలు దిశానిర్దేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. నర్సాపూర్ నియోజకవర్గం కార్యకర్తలకు సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని నిర్ణయించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసికెళ్లాలని చూస్తున్నారు.

**-వైఫల్యాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ పార్టీ కసరత్తు..**

బీఆర్ఎస్ నేతలు అభ్యర్థుల గెలుపునకు ప్రణాళికలు రచిస్తున్నారు.మండల గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సమయతమవుతున్నారు.మండల గ్రామ స్థాయిలో సమస్యలపై ప్రభావం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

## చల్మెడ దుర్గామాత లక్కీడ్రాలో తులం బంగారం

**నిజాంపేట,అక్టోబర్04(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ శ్రీభద్రకాళి ఉత్సవ కమిటీ మీదిగడ్డ వారి 4వ వార్షికోత్సవంలో భాగంగా కమిటీ సభ్యులు లక్కీడ్రాను ఏర్పాటు చేశారు.ఈ లక్కీడ్రాలో మొదటి బహుమతి నందిగామకు చెందిన టంకరి నవీన్ తులం బంగారం గెలుచుకున్నాడు.రెండో బహుమతి అమ్మవారి లడ్డును కాకి ప్రదీప్ కుమార్ గెలుచుకోగా..మూడో బహుమతి నాలాం విజయ్ అమ్మవారి పట్టుచీరను గెలుచుకున్నాడు. కమిటీ సభ్యులు వారికి సన్మానించి బహుమతుల



ను అందించారు.వారికి అమ్మవారి కృప ఉండాలని కోరుకున్నాను.ఈ కార్యక్రమంలో భద్రకాళి ఉత్సవ కమిటీ మీదిగడ్డ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘం సబ్జీమండి ఆధ్వర్యంలో యంపీ డీ.కే.అరుణకు ఘన సన్మానం..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్04(సూర్యరేఖ)**గంగపుత్ర సంఘం సబ్జీమండి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మాతా మహంకాళి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది.శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యంపీ డీ.కే.అరుణ పాల్గొనగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుడుమని చంద్రకాంత్,ల బృందం శాలువా కప్పి ఘనంగా సత్కరించి.జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సబ్జీమండి ప్రధాన కార్యదర్శి కుడుముల విగ్నేష్,మంగలిపల్లి బాలనరసింహ,అల్లే వినోద్ కుమార్,చింత శ్రీకాంత్,గుడిమణి మధుకర్,తదితర ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు,పెద్దలు,పిల్లలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## అలై బలై కార్యక్రమంలో దేవర వంశీకి ఘన సత్కారం.




**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్04(సూర్యరేఖ)** నాంపల్లిలోని ఎక్సిబిషన్ గ్రౌండ్స్‌లో దాసర పర్వదినంను పురస్కరించుకొని కార్యక్రమం చైర్‌పర్సన్ హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి నిర్వహించిన అలై బలై కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబుతో పాటు పలువురు రాజకీయ,సినీ ప్రముఖులు హాజరయ్యారు.ఉత్సవంలో అలై బలై కార్యక్రమం ధూంధాంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులకు అలై బలై కార్యక్రమ వ్యవస్థాపకులు బండారు దత్తాత్రేయ జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించడం విశేషం.కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసారు.

## వరద తీవ్రతకు దెబ్బతిన్న బ్రిడ్జిలను పరిశీలించిన మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

**తెగిన రోడ్లు బ్రిడ్జిల పరిశీలన..**




**నిజాంపేట,అక్టోబర్04 (సూర్యరేఖ)** భారీ వర్షాలు వరద తీవ్రతకు నిజాంపేట మండల కేంద్రంలోని మల్కా చెరువు మత్తడి బ్రిడ్జి, నందిగామ బ్రిడ్జిలు రోడ్లు పూర్తిగా దెబ్బ తినడంతో




వాటిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఈ నెల 8న సెంట్రల్ టీం సభ్యుల పర్యటన నేపథ్యంలో బ్రిడ్జిలను పర్యవేక్షించామన్నారు.వరద తీవ్రతకు ఎంత నష్టం వాటిల్లిందనే దానిపై సెంట్రల్ టీం సభ్యులు పరిశీలిన చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి, ఆర్ఐ ఇమాద్,ఇంచార్జ్ ఎంపీఓ వెంకటనరసింహారెడ్డి ఏపీఓ శ్రీనివాస్,ఆర్ అండ్ బి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రవితేజరెడ్డి వైపు యువత చూపు







**గతంలో జడ్పీటిసిగా చేసిన కరుణ మల్లారెడ్డి సేవలు మరువలేము..**

**కొల్చారం మండలం వివిధ గ్రామాల ప్రజల అభిప్రాయం..**

**కొల్చారం,అక్టోబర్04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నుండి జడ్పిటిసి అభ్యర్థిగా పైతర గ్రామానికి చెందిన యాబన్నగారి రవితేజ రెడ్డి పేరు బలంగా వినిపిస్తుంది. కొల్చారం మాజీ జెడ్పిటిసి యాబన్నగారి కరుణ మల్లారెడ్డి అప్పట్లో టిడిపి ప్రభుత్వంలో కొల్చారం మండలం జడ్పిటిసిగా పనిచేసే కొల్చారం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విషయాలను వివిధ గ్రామాల ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించిన యావన్నగారి మల్లారెడ్డి..ఉమ్మడి మెదక్ జిల్లా ఉన్నప్పుడు అప్పటి హయాంలో కొల్చారం మండలం జడ్పిటిసిగా యావన్న వారి కరుణ మల్లారెడ్డి పని చేశారు. కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాలపై కప్పులు విద్యార్థులపై పడడంతో వెంటనే అక్కడికి చేరుకున్న కరుణ మల్లారెడ్డి..అప్పటి కలెక్టర్ శాంతి కుమార్ తో వెంటనే చిన్న ఘనపూర్ పాఠశాలను మరమ్మత్తులు చేయించాలని కలెక్టర్ తో స్వయంగా ఫోన్లో మాట్లాడారు.ఆ విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా కలెక్టర్ శాంతి కుమారి చిన్న ఘనాపూర్ పాఠశాల సందర్శించారు.

**-రవితేజరెడ్డి వైపు యువత చూపు**

కొల్చారం మండలంలో అన్ని గ్రామాల యువ నాయకులు కొల్చారం మండలం జడ్పిటిసిగా పోటీ చేస్తున్నందుకు సిద్ధంగా ఉన్న యాభన్నగారి కరుణ మల్లారెడ్డి కుమారుడు రవితేజరెడ్డి వైపు యువకులు మొగ్గు చూపుతున్నారని స్థానిక సమాచారం.

**-మాజీ జెడ్పిటిసి కరుణ మల్లారెడ్డి చేసిన సేవలు మరువలేము..**

టిడిపి ప్రభుత్వ హయాంలో కొల్చారం మండలం జడ్పిటిసిగా పనిచేసిన యాబన్నగారి కరుణ మల్లారెడ్డి చేసిన సేవలు మరువలేమని కొల్చారం మండలం చెందిన వివిధ గ్రామాల ప్రజలు వారి అభిప్రాయాలను చెప్పారు.కొల్చారం మండలం జడ్పిటిసిగా యాబన్నగారి కరుణ మల్లారెడ్డి కుమారుడు రవితేజ రెడ్డి కొల్చారం జడ్పిటిసిగా భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని కొల్చారం మండల ప్రజలకు ఉందని వారి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**-ఏ వ్యక్తిని పలకరించిన రవితేజరెడ్డి పేరే..**

కొల్చారం జడ్పిటిసిగా ఎవర్ని గెలిపిస్తారని ప్రజలను అడుగుతే పైతర గ్రామానికి చెందిన యాబన్నగారి కరుణ మల్లారెడ్డి తెలంగాణ రాష్ట్రం కోసం రోడ్లమీద ధర్నాలు చేసిన నాయకుడు మల్లారెడ్డి అని ప్రజలు అంటున్నారు. తప్పకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన కుమారు రవితేజ రెడ్డిని జెడ్పీటీసీ గెలిపించుకునే ఆలోచనలో కొల్చారం మండల ప్రజలు ఉన్నట్లు సమాచారం.

# నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులను రక్షించిన పోలీసు,అగ్నిమాపక సిబ్బంది





**కొల్చారం,అక్టోబర్04(సూర్యరేఖ)**మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల ఆలయం సమీపంలోని చెక్ డ్యాం వద్ద శనివారం జరిగిన ఘటనలో ఇద్దరు యువకులను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో రక్షించారు. హైదరాబాద్ కూకట్‌పల్లి నుండి వచ్చిన సుమారు 20మంది యువకులు అమ్మవారి విగ్రహ నిమజ్జనం అనంతరం స్నానం చేస్తుండగా వినయ్ అనే యువకుడు కాలు జారి ప్రవాహంలో కొట్టుకుపోయాడు.అతడిని కాపాడేందుకు మరో యువకుడు సాయి కూడా నదిలోకి దిగి ప్రవాహంలో కొంతదూరం కొట్టుకుపోయారు. ఇద్దరూ నది మధ్యలో చెట్లను పట్టుకొని ప్రాణభయంతో నిలిచిపోయారు. ఈ విషయాన్ని గమనించిన తోటి స్నేహితులు, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా,పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ క్యూఆర్టీ,పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అనంతరం ఉన్నతాధికారుల సూచనల మేరకు డీఎస్పీ ప్రసన్నకుమార్,రూరల్ సీఐ జార్జి అగ్నిమాపక కేంద్ర అధికారి వెంకటేష్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది,పోలీసుల సహకారంతో తాడు సాయంతో నీటిలోకి దిగి ఇద్దరు యువకులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.వారిని అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ సందర్భంగా స్థానికులు,తోటి యువకులు పోలీసు అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు.ఈ ఘటనపై మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... నీటి ప్రవాహాల వద్ద ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని,విగ్రహ నిమజ్జనాల కోసం వచ్చే వారు నది ప్రవాహ ప్రాంతాల్లోకి వెళ్లరాదని సూచించారు.అలాగే పోలీసులు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ ప్రమాదంలో ఇద్దరు యువకుల ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు,క్యూఆర్టీ మరియు అగ్నిమాపక సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ధన్వాడ మండల జడ్పిటిసి,బిజెపి అభ్యర్థిగా ఆశిస్తున్న పాండునాయక్



**నారాయణపేట, అక్టోబర్04 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,ధన్వాడ మండలం నుండి బిజెపి అభ్యర్థిగా జెడ్పిటిసి టికెట్ కోసం ఆశిస్తున్న పాండునాయక్. శనివారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ...

ధన్వాడ మండలంలో 38శాతం గిరి జనులు దాదాపు 6వేలకు పైచిలుకు ఉన్నారని,గత ఎన్నికల్లో ఆఏడు మంది సర్పంచ్‌లు ఇద్దరూ ఎంపీటీసీలు, ఒక ఎంపీపీ జెడ్పిటిసిగా కొనసాగారని అందుకు ఈసారి గిరిజనులందరూ ఏకమై ఏపార్టీ నుండి టికెట్ ఇస్తారన్న నమ్మకంతో ఆశిస్తూ ఒక్క జడ్పిటిసిలో జనరల్ స్థానంలో గిరిజనులు దక్కించు కోవాలని ఆశిస్తున్నానని పాండునాయక్ తెలిపారు.

## దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లంగర్ హౌజ్ రామ్ లీలా మైదాన్ లో ఘనంగా దసరా వేడుకలు



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 04(సూర్యరేఖ)** దసరా ఉత్సవ సమితి లంగర్ హౌస్ లో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు అల్వాల ఇంద్రసేనారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉప్పరి పాండు కుమార్ కోశాధికారి సుధీర్ యాదవ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు జరిగాయి.రామ్ లీలా మైదానంలో దసరా ఉత్సవాలను శ్రీశ్రీశ్రీ మహంత్ రాహుల్ దాస్ బాబా మంగళ శాసనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు మొదలైనాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జి,రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్,మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్,మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి,బద్దం మహిపాల్ రెడ్డి,జాతీయ కోఆర్డినేటర్ నూనె బాలరాజు,టిఆర్ఎస్ నాయకులు జీవన్ సింగ్,మిత్ర కృష్ణ,శేఖర్ రెడ్డి,దేవర వంశి, తదితరులు దసరా ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు,పుర ప్రముఖులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రధాన వక్త శ్రీధర్ మాట్లాడుతూ...స్వదేశీ వస్తువులను వాడాలని పిలుపునిచ్చారు.కుటుంబ సంబంధాలు హిందువుల జనాభాను పెంచాలని ప్రజలకు అయన పిలుపు నిచ్చారు. పర్యావరణాన్ని రక్షించి హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను సంఘటితంగా ఎదుర్కొనాలని విజయదశమి సందర్భంగా పిలుపు నిచ్చారు.వేడుకల్లో పాల్గొన్న వారిని ప్రతిభావంతులైన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసిన దసరా ఉత్సవ సమితి లంగర్ హౌస్ ఘనంగా సత్కరించింది.

## పోటీ ప్రపంచంలో జీవించాలంటే మంచితనంతో పాటు మొండితనం ఉండాలి..

**ఎవరి నుంచి ఏదీ ఆశించవద్దు,అది మన ఆనందాన్ని చంపేస్తుంది..**

**వెంకటేష్ యాదవ్.**



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్ 04(సూర్యరేఖ)** దేశంకోసం ధర్మంకోసం నమ్మిన సిద్ధాంతాల కోసం నిరంతరం పరితపిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోదీ వలే పోటీ ప్రపంచంలో జీవించాలంటే బీజేపీ కార్యకర్తల్లో మంచితనంతో పాటు మొండితనం కూడా ఉండాలని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జియాగూడ డివిజన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ... ప్రపంచంలో బ్రతకాలంటే మంచితనం మొండితనం రెండు ఉండాలని,మంచితనం మనుషుల మీద చూపించాలని మొండితనం పరిస్థితుల మీద చూపించాలన్నారు. ఎవరినుంచి ఏదీ ఆశించవద్దని,అది మన ఆనందాన్ని చంపేస్తుందన్నారు. మనిషి తనను తాను నమ్ముకోవాలని,తద్వారి జీవితం ఉన్నత స్థాయిలో ఉంటుందని వెంకటేష్ యాదవ్ అన్నారు.ఇతర పార్టీలో కార్యకర్తలు ఉంటారని కానీ బీజేపీలో భక్తులు ఉంటారన్నారు,మాగర్వ,మా గౌరవం కాశాయ జెండా త్యాగానికి వెనుకాడం,తెగించి కొట్లాడుతాం అని అన్నారు. నేడు భారత దేశ ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ దేశానికి సుస్థిర పాలన అందిస్తున్నారని కొనియాడారు.ఆయన ప్రపంచ దేశాల సరసన భారత దేశాన్ని నిలిపే దిశగా పాలన కొనసాగిస్తున్నారని,ఆయనను ప్రపంచ దేశాలు అత్యంత గౌరవ ప్రదంగా ఆహ్వానించి సత్కరిస్తూ,సరసన నిలుపుకుంటున్నాయంటే ఆయనను విశ్వ గురువుగా భావించడంతో ప్రపంచ దేశాల ముందు భారత దేశనికి గౌరవం పెరిగినట్టేనని వెంకటేష్ యాదవ్ అన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బాల్య స్నేహితులు..



**బెల్లంపల్లి,అక్టోబర్04(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన బాల్య స్నేహితులు చాలా రోజుల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు.విజయదశమి సందర్భంగా స్వగ్రామాలకు వచ్చిన వీరు, శనివారం సెలవు దినాన్ని సద్వినియోగం చేసుకొని మందమరి మండలం బొక్కలగుట్ట దేవస్థానాన్ని దర్శించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆశీర్వాదాలు పొందారు.దీర్ఘకాలం తర్వాత కలుసుకోవడంతో పరస్పరం తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ నవ్వులు పంచుకున్నారు.చిన్ననాటి ఆటలు, పాఠశాల జ్ఞాపకాలు,కలిసి గడిపిన ఆనంద క్షణాలను మరోసారి మనసులో ముద్రించుకున్నారు. స్నేహం అనేది కాలంతో కరిగిపోని అనుబంధమని,దూరం ఉన్న హృదయాలను దగ్గరగా ఉంచేదని,ఈ కలయిక మరోసారి నిరూపించింది. ఒకరితో ఒకరు సుఖదుఃఖాలు పంచుకుంటూ,స్నేహబంధం మరింత బలపడేలా ఆ రోజును ఆప్యాయంగా గడిపారు.

## ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం..





**మణికొండ,అక్టోబర్04(సూర్యరేఖ)** నగర సంస్కృతి ఉట్టిపడేలా కుల,మత వర్గ రాజకీయాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వంగా కలసి మెలసి జరుపుకునే విజయదశమి అలయ్ బలయ్ కార్యక్రమానికి ప్రత్యేక స్థానం ఉందని,భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు,లు అన్నారు.వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం అలకాపూర్ టవున్షిప్ మహాత్మా గాంధీ పార్కు,ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాయాజాల ప్రదర్శన,ధ్వన్యనుకరణ,కోలాటం ఆటపాటలతో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజలు తండోప తండాలుగా తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో రాజకీయ పోస్టర్లు తొలగింపు..



**నిజాంపేట,అక్టోబర్04(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో రాజకీయపరమైనటువంటి ఫ్లెక్సీలను గోడ రాతలను తొలగించడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి నర్సింలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక ఎలక్షన్ నేపథ్యం లో ఎన్నికల కోడ్ ఉన్నందున ఫ్లెక్సీలను గోడపై ఉన్నటువంటి రాతలను తొలగించామన్నారు. ఎలక్షన్ కోడ్‌లో ఫ్లెక్సీలు వేయించుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కరోబార్ కొండల్ రెడ్డి ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో దుర్గాభవాని మత నిమర్జనం..





**అందోల్,అక్టోబర్04(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ లో అమ్మవారి శోభ యాత్ర భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 11 రోజులు కఠోర దీక్షలో ఉండి అట పాటలతో భక్తి పాటలు,కోలాటలతో శోభ యాత్ర అంగరంగ వైభవంగా పురావిధుల గుండా భారీ ఊరేగింపుగా గ్రామంలో శోభయాత్ర చేపట్టారు. ఈకార్యక్రమానికి గ్రామ పెద్దలు,ప్రజలు భారీగా పాల్గొన్నారు

## నూతన ఎస్పీని కలిసిన భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు..



**నారాయణపేట,అక్టోబర్04(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాకు కొత్తగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినీత్,ని శనివారం మర్యాదపూర్వకంగా జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ,జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి, జిల్లా సహాకార్యదర్శులు మహిపాల్ రెడ్డి, మిస్కిన్ ప్రభు,మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్,కలిసి పూల బొకే,తో శాలువా ద్వారా సన్మానించడం జరిగినది.

## సర్పంచ్ బరిలోకి డైరెక్టర్,మోటివేషన్ స్పీకర్ ప్రకాష్

**గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని వ్యాఖ్య**



**నారాయణఖేడ్,అక్టోబర్04 (సూర్యరేఖ)** నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండలం చాప్ట ఖదీం గ్రామంలో మొట్టమొదటి సారి ఎస్సీ జనరల్ రిజర్వేషన్ రావడంతో యువకుడు రాజకీయం అనుభవం గల నాయకుడు డైరెక్టర్,మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ సర్పంచ్ బరిలోకి రాబోతున్నారు. దీంతో స్థానికంగా ప్రజలు సైతం ప్రకాష్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. కావున గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు ప్రతి ఒక్కరూ సహకరిస్తే సర్పంచ్‌గా గెలిచి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రకాష్ తెలిపారు .గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఉన్నత గ్రామంగా తీర్చిదిద్దుతానని వివరించారు.

# ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకం ఇంద్రారెడ్డి

**రాజేంద్రనగర్ ప్రజలకు పట్లోళ్ల కుటుంబం రుణపడి ఉంటుంది..**

**రాజేంద్రనగర్ సర్కిల్లో ఘనంగా దివంగత ఇంద్రారెడ్డి జయంతి వేడుకలు..**






**రాజేంద్రనగర్,అక్టోబర్04(సూర్యరేఖ)**ఇంద్రారెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తమ కుటుంబానికి రాజకీయ జీవితానికి అండగా ఉన్న రాజేంద్రనగర్ ప్రజలకు రుణపడి ఉంటామని ఇంద్రారెడ్డి తనయుడు రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తెలిపారు.శనివారం మాజీ హోంమంత్రి దివంగత ఇంద్రారెడ్డి 71వ జయంతిని పురస్కరించుకొని డైరీ ఫార్మ్ చౌరస్తాలో సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకల్లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని ఇంద్రారెడ్డి చిత్ర పటానికి రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్,తో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...తరాలు మారినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ఇంద్రారెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు.మా కుటుంబానికి అండదండలుగా ఉంటున్న రాజేంద్రనగర్ ప్రాంత ప్రజలను ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ ప్రాంత ప్రజల కోసం తమ కుటుంబ తలుపులు తెరిచే ఉంటాయన్నారు.ఇంద్రారెడ్డి ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో నిత్యం ఆలోచించేవాడు' అని తన తండ్రి విషయమై కార్తీక్ రెడ్డి తెలిపారు. ఇంద్రారెడ్డి చనిపోయి 25 ఏళ్లు అవుతున్నా రంగారెడ్డి జిల్లా ప్రజలు ఆదరిస్తూ మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు.ఈ ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. తుదిశ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన స్వర్గీయ ఇంద్రారెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ అమరులే అని స్పష్టం చేశారు.తరాలు మారినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ఇంద్రారెడ్డికే దక్కుతుందన్నారు.పేదలకు అండగా నిలిచిన ఇంద్రారెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.ప్రజల కోసం తమ కుటుంబ తలుపులు తెరిచే ఉంటాయన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.తుదిశ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన స్వర్గీయ ఇంద్రారెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ అమరులే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోరెడ్డి ధర్మారెడ్డి ఎస్.వెంకటేష్ కురుమ,జహీరుద్దీన్,జాలిగం చిత్తారి రాముయాదవ్ కొత్త రాజశేఖర్ రెడ్డి రమేష్ చారి,జీవన్ దాస్,రఘుయాదవ్,బద్దం శ్రీకాంత్ రెడ్డి ఎడ్లకాడి సూర్యం,దుర్గేష్,రాజేష్ యాదవ్,పుప్పాల లక్ష్మణ్,శ్రీవర్ధన్ రెడ్డి,పచ్చ శ్రీనివాస్ నయీమ్ కొంపల్లి జగదీష్,శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శాంతికి భంగం కలిగించిన 7 మంది అరెస్టు



**బెల్లంపల్లి,అక్టోబర్ 04(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన గొడవకు సంబంధించి ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు దేవాపూర్ ఎస్.ఐ.గంగారం తెలిపారు.2025అక్టోబర్ 3న సాయంత్రం 5:30 గంటల సమయంలో కొండాపూర్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న వైన్‌షాప్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.గూడెంకు చెందిన అచ్యుత్ రావు,గూడెం రామచందర్ అక్కడ ఉండగా, దేవాపూర్ గ్రామానికి చెందిన బోర్లకుంట ప్రణయ్, జంగు అనే వ్యక్తులు డబ్బుల విషయంలో వాగ్వాదం జరుపుకుంటున్నారు.ఈ వివాదాన్ని ఆపేందుకు ప్రయత్నించిన రామచందర్‌పై బోర్లకుంట ప్రణయ్, రామ్టెంకీ చంద్రయ్య,చునార్కర్ రాజేష్,కోమటి చెను గ్రామానికి చెందిన జాడి కిరణ్,దుర్గం శేఖర్, బోర్లకుంట ప్రవీణ్ మరియు జాడి సాగర్ దాడి చేశారు.వీరు రామచందర్‌ను అవమానకరంగా తిట్టి, చేతులు కాళ్లతో తన్ని,బీరు బాటిల్‌తో కొట్టి గాయపరిచారు. అంతేకాకుండా,చంపుతామని బెదిరించారు.బాధితుడు గూడెం రామచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవాపూర్ ఎస్.ఐ. గంగారం కేసు నమోదు చేసి,శనివారం నిందితులైన 7 మందిని అరెస్టు చేశారు.అలాగే గతంలోనూ నేరచరిత్ర కలిగిన బోర్లకుంట ప్రణయ్‌పై రౌడీషీట్ ఓపెన్ చేయబడుతుందని ఎస్.ఐ.గంగారం వెల్లడించారు. ప్రజా శాంతికి భంగం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని,చట్టాన్ని అతిక్రమించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని దేవాపూర్ ఎస్.ఐ. గంగారం హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




**బొహిని దర్శన్.**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్04(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన పి.ఎం.జీవన్ జ్యోతి బీమాయోజన పీ.ఎం.సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బొహిని దర్శన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బొహిని దర్శన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉపాది కూలీలను,ఆటో డ్రైవర్లను,డ్వాక్రా మహిళలు,కల్లు గీత కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ఇలాంటి రంగాలలో ఉన్న హైరిస్క్ వారందరిని ఈ పథకం క్రింద నమోదుచేయాలని సూచించారు. పి.ఎం.జీవన్ జ్యోతి బీమా యోజన కింద 18 నుండి 50 సంవత్సరాల వయస్సు కల్గిన వారు సంవత్సరంనకు రూ.436 చెల్లిస్తే ప్రమాదవశాత్తు అనుకోని సంఘటనలు సంభవిస్తే రూ.2 లక్షలు వరకు ఇన్సూరెన్స్ వస్తుందని తెలిపారు. పీ.ఎం.సురక్షబీమా కింద 18 నుండి 70సంవత్సరాల వయస్సు వారు రూ.20 చెల్లిస్తే ప్రమాద బీమా కింద రూ.2 లక్షల వరకు చెల్లిస్తారని,ప్రమాదంలో అంగవైకల్యం కల్గిన వారికి కూడ పథకం వర్తిస్తుందని వివరాలను వెల్లడించారు.ఈ పథకం నమోదు చేయడానికి పథకాల బ్యాంక్ ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని,బ్యాంక్ ఖాతాలు లేని వారు నూతన ఖాతాలు తెరిచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన పి.ఎం.జీవన్ జ్యోతి బీమా యోజన,పీ.ఎం.సురక్ష బీమా యోజన పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బొహిని దర్శన్ కోరారు.

# శ్రీభూలక్ష్మమ్మ దేవాలయంలో దుర్గమ్మ అమ్మవారి పట్టుచీరకు రికార్డు ధర







**పద్మశాలిపురంలో రూ.4.75 లక్షలు పలికిన అమ్మవారి పట్టుచీర..**
**వేలం పాటలో అమ్మవారి పట్టుచీరను దక్కించుకున్న కొండా కవిత వెంకటేష్**

**రాజేంద్రనగర్,అక్టోబర్04(సూర్యరేఖ)** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పద్మశాలిపురం శ్రీభూలక్ష్మమ్మ దేవాలయం ఆవరణలో జైమాతాది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలను 9 రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.నవరాత్రులు పూజలందుకున్న అమ్మవారి పట్టు చీరను వేలంపాట నిర్వహించారు.అమ్మవారి పట్టు చీరను కొంటే సిరుల పంట పండిస్తుందని భక్తుల నమ్మకం మెండుగా ఉండడంతో తన రికార్డును తనే బ్రేక్ చేసుకుంటూ రికార్డ్ ధర పలుకుతుంది.అమ్మవారి పట్టు చీరను వేలంలో దక్కించుకునేందుకు భక్తులు ఆసక్తి కనబరిచారు.అమ్మవారి పట్టుచీరను వేలం పాట పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.అమ్మవారి పట్టుచీరను వేలం పాట వేయగా పద్మశాలిపురంకు చెందిన కొండా కవిత వెంకటేష్ రూ.4,75,000లకు పోటీపడి వేలంపాటలో దక్కించుకున్నారు.కవిత కుటుంబ సభ్యులకు అమ్మవారి కృపకటాక్షాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని జైమాతాది యూత్ అసోసియేషన్ ఆకాక్షించారు.భక్తుల కోలాహలం డప్పు చప్పుళ్ల మధ్య అమ్మవారి శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం నాగర్ కర్నూల్ జిల్లాలోని సోమశిలలో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

**2002 సం.లో మొదలైన వేలం పాట..**

2002లో కేవలం రూ.501తో ప్రారంభమైన వేలంపాట లక్షలకు చేరుకుంది.2002 నుంచి 2017 వరకు వేలల్లో మాత్రమే చీరను వేలంలో దక్కించుకున్నారు.ప్రతి ఏటా రికార్డు ధర పలుకుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పద్మశాలిపురం అమ్మవారి పట్టుచీరకు 24 ఏళ్ల చరిత్ర ఉంది.2018 నుంచి లక్షల్లోకి చేరి ఎప్పటికప్పుడు తన రికార్డులనే తానే బ్రేక్ చేసుకుంటూ వస్తుంది.గత 2018 సంవత్సరం నుంచి అమ్మవారి పట్టు చీర రికార్డు ద్వారా పలుకుతూ వచ్చింది.ఆ ఏడాదిలో సంకూరి జయప్రకాష్ రూ.1.01లక్షకి వేలంలో సంకూరి జయప్రకాష్ దక్కించుకున్నాడు.వరుసగా 2019 ఏడాదిలో రూ.1.08 లక్షలు,2022 సం.లో రూ.3. లక్షల ఒక వెయ్యి116,2023 సం.లో రూ.3.75 లక్షలకు సంకూరి జయప్రకాష్ వేలంలో మూడుసార్లు సొంతం చేసుకున్నాడు.గత ఏడాది రూ.3.79 లక్షలకు గంజి లాలేశ్వర్ పోటీపడి సొంతం చేసుకున్నాడు.ఈసారి ఏకంగా రూ.4.75 లక్షలకు కవిత వెంకటేష్ దంపతులు వేలంలో సొంతం చేసుకున్నారు.

## వరదల వల్ల తెగిపోయిన వంతెనలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్







**రామాయంపేట,అక్టోబర్ 04(సూర్యరేఖ)** ఉమ్మడి రామాయంపేట మండలం పర్వతాపూర్ కాట్రియాల,నిజాంపేట మండలం నస్కల్ నందిగామ వంతెనలను శనివారం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల వల్ల తెగిపోయిన వంతెనలను రహదారులను రైతుల పంట పొలాలలో ఇసుక మెటలు వేసిన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి వరదల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ నెల 8న కేంద్ర టీమ్ సభ్యుల పర్యటన నేపథ్యంలో వంతెనను రహదారులను పరిశీలించినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ టీమ్ సభ్యులు ఎంత నష్టం కలిగిన దానిని త్వరలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేయనున్నట్లు వెల్లడించారు.అయన వెంట రామాయంపేట మండల తహసిల్దార్ రజనీకుమారి,మండల ఎంపీడీవో శాజీలోద్దీన్ రూరల్ ఆర్ఐ గోపి నిజాంపేట తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రాజిరెడ్డి ఆర్ఐ ఇమాద్ వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు





**రామాయంపేట,అక్టోబర్ 04 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో దుర్గామాత నిమజ్జన ఉత్సవాలు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధల మధ్య నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాలు పట్టణంలోని ప్రధాన వీధులు చౌరస్తాలు పూలతో,లైట్లతో నిండిపోయి వెలుగులతో విరమింపజేశాయి.ఈ నిమజ్జన కార్యక్రమాల్లో భాగంగా రామాయంపేట రెడ్డికాలనీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. మహిళ కళాబృందాలు రంగురంగుల వస్త్రధారణలో సంప్రదాయ దుస్తుల్లో డప్పు చప్పుల మధ్య,కోలాటాల విన్యాసాలతో భక్తులు అలరించారు. పాటలు నృత్యాలు,డప్పుచప్పుల ధ్వనులు కలగలిసిన ఈ దృశ్యాలు పట్టణాన్ని పండుగ సంబరాలలోకి తీసుకెళ్లాయి.ప్రదర్శనల సమయంలో ప్రేక్షకులు ఘనంగా హర్షధ్వానాలు చేస్తూ కళాకారిణులను అభినందించారు.ఈ ఉత్సవాలను వీక్షించడానికి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి దుర్గామాత నిమజ్జనాన్ని దర్శించుకున్నారు. పట్టణ పోలీసులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది భారీగా ఏర్పాట్లు చేసి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. భక్తి ఆనందం,సాంప్రదాయం కలగలిసిన ఈ దుర్గామాత నిమజ్జనోత్సవాలు రామాయంపేట పట్టణాన్ని ఓఅద్భుత సాంస్కృతిక వేదికగా మహిళలు,యువతులుపిల్లలు భక్తి భావంతో తల్లి దుర్గామాతకు,పూలు సమర్పిస్తూ నినాదాలతో వీధులలో మార్మోగించారు..

### నేడు రజక సంఘం అలై బలై కార్యక్రమం విజయవంతం చేయండి..



**రామాయంపేట,అక్టోబర్ 04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో ఆదివారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు రజక సంఘం ఆధ్వర్యంలో అలై బలై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ముఖ్య సమన్వయకర్త మామిడి సిద్ధరాములు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మెదక్ జిల్లా రజక కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు మరియు ముఖ్యనాయకులు జిల్లా యూత్ కమిటీ సభ్యులు రజక సంఘ ముఖ్య నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సమన్వయకర్త మామిడి సిద్ధరాములు,రామాయంపేట మండల గౌరవ అధ్యక్షులు చాకలి చిన్ననారాయణ,మండల అధ్యక్షులు బజార్ పోచయ్య,మండల కార్యదర్శి సాకలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### కాట్రియాలలో ఘనంగా దుర్గామాత నిమజ్జనం కార్యక్రమం..



**రామాయంపేట,అక్టోబర్ 04(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో శ్రీదుర్గామాత ఉత్సవాల కమిటీ 20 సంవత్సరాలలో వార్షికోత్సవం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమాత అమ్మవారు రాజరాజేశ్వరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉత్సవ కమిటీ సభ్యులు తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న దుర్గామాత లడ్డు.అలాగే అమ్మవారు ధరించిన చీరలను వేలం పాటలో పాల్గొని భక్తులు లడ్డు చీరలను దక్కించుకున్నారు. అనంతరం మహిళలు కోలాటం బతుకమ్మ దాండియా యువకులు ఆటపాటలతో చిందులు వేసి అమ్మవారి శోభయాత్ర గ్రామంలో ఘనంగా చేపట్టారు.తర్వాత స్థానిక పెద్ద చెరువులో దుర్గమాత నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారి కృప గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీదుర్గామాత కమిటీ అధ్యక్షులు చాకలి శ్యాములు, ఉపాధ్యక్షులు బ్యాగరి నాగరాజు,క్యాషియర్ సందీప్ కుమార్,సలహాదారులు గొల్ల శ్రీశైలం.మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్ కొప్పుల హనుమండ్లు,కొత్త రాజేందర్ గుప్తా కుమ్మరి సత్యపాల్,కమ్మరి రమేష్ చారి,గొల్ల నరేష్,మద్ది ప్రభాకర్, బిక్షపతి,సర్దార్ నాయక్,గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం..

**ఘనంగా దుర్గామాత శోభాయాత్ర..**
**కోలాటాలు,డ్యాన్సులతో యువత సందడి..**
**అమ్మవారి పూజలో పాల్గొన్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్**



**రాజేంద్రనగర్,అక్టోబర్04(సూర్యరేఖ)** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు. రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు,యువతీ యువకులు ఆటపాటలు కోలాటాలు ఆకట్టుకున్నాయి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకు ముందు అమ్మవారి చీరెలు,లడ్డు,ఇతర సామగ్రిని వేలం వేయగా భక్తులు పోటీ పడ్డారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ బస్తీలలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారిని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి నిమజ్జనానికి తరలించారు.అమ్మవారిని దర్శించుకున్న వారిలో బీఆర్ఎస్ నాయకులు,బస్తీ ప్రజలు, అమ్మవారిని నిలకలిపిన ప్రతినిధులు,తదితరులు ఉన్నారు.అమ్మవారి ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అలుపెరుగని బాటసారి దివంగత,మాజీ మంత్రి ఇంద్రారెడ్డి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**



**గండిపేట్,అక్టోబర్04(సూర్యరేఖ):** ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుడు ప్రజా నాయకుడు స్వర్గీయ మాజీ హెూంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని రాజేంద్రనగర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.శనివారం ఇంద్రారెడ్డి 71వ జయంతిని పురస్కరించుకొని గండిపేట్ చౌరస్తాలో ఉన్న స్వర్గీయ ఇంద్రారెడ్డి విగ్రహానికి నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు: కే.విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తరాలు మారినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ఇంద్రారెడ్డికే దక్కుతుందని వ్యాఖ్యానించారు.పేదలకు అండగా నిలిచిన ఇంద్రారెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని వ్యాఖ్యానించారు.ప్రజల కోసం తమ కుటుంబ తలుపులు తెరిచే ఉంటాయన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని వివరించారు. తుదిశ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన స్వర్గీయ ఇంద్రారెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ నిజాముద్దీన్ ముక్తార్ వరదాచార్యులు ముత్యాలు మల్లేష్ చిరంజీవి సయ్యద్ సత్తార్ ఖాన్ మహమూద్ విష్ణువర్ధన్ సయ్యద్ నరసింహ మహేష్,శ్రీకాంత్ రెడ్డి,సాయి,గణేష్ ముదిరాజ్ మైపాల్ సంతోష్ వీరేష్ కార్తీక్ ప్రవీణ్ శ్రీశైలం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# సగర సంఘం రాష్ట్ర అధ్యక్షునికి అరుదైన గౌరవం








**శేఖర్ సగరకు డాక్టరేట్ అవార్డ్‌ను ప్రధానం చేసిన అమెరికా కాలిఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ..**

**డాక్టర్ ఉప్పరి శేఖర్ సగరకు శుభాకాంక్షలు తెలిపిన సగర సంఘం నాయకులు**

**రాజేంద్రనగర్,అక్టోబర్04(సూర్యరేఖ)**విద్యార్థి దశ నుంచి ఎబివిపి,ఆర్ఎస్ఎస్ లో నేర్చుకున్న క్రమశిక్షణ,కార్యదీక్ష,జర్నలిస్ట్ గా 25 సంవత్సరాల ప్రయాణంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా,జార్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీయూడబ్ల్యూజే)రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, తన తల్లిదండ్రుల పేరుమీద నెలకొల్పిన బుచ్చమ్మోళ్ళ వెంకటమ్మ పరమయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గా పేద విద్యార్థులకు చేసిన సేవలు, తెలంగాణ సగర కులాన్ని జాగృతం చేయడంలో గత 11సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలను గుర్తించి అమెరిక క్యాలీపోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేసింది.దేశ రాజధాని ఢిల్లీ నోయిడా మయూరి విహార్ లోని హెూటల్ హాలిడే ఇన్ లో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ హాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగరకు సగర సంఘం రాష్ట్ర నాయకులు,జిల్లాల నాయకులు,బీసీ సంఘం నాయకులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# పాపం అభిషేక్ శర్మ.. ఊహించని షాకిచ్చిన బీసీసీఐ!?



భారత వన్డే జట్టులోకి ఎంట్రీ ఇవ్వాలనుకున్న యువ సంచలనం అభిషేక్ శర్మకు నిరాశే ఎదురైంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో అభిషేక్‌కు చోటు దక్కలేదు. రెగ్యూలర్ ఓపెనర్లగా శుబ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఉండగా.. బ్యాకప్ ఓపెనర్‌గా యశస్వి జైశ్వాల్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. జైశ్వాల్ చివరగా ఈ ఏడాది ఫిబ్రవరిలో భారత తరపున వన్డేల్లో ఆడాడు. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి అతడిని పక్కన పెట్టారు. మళ్లీ ఇప్పుడు ఆసీస్‌తో సిరీస్‌కు ఈ ముంబై ఆటగాడికి సెలక్టర్లు తిరిగి పిలుపునిచ్చారు.

అభిషేక్ వెయిట్ చేయాల్సిందే..

అయితే అభిషేక్ శర్మ ప్రస్తుతం వైట్ బాల్ క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. ఇటీవల ముగిసిన ఆసియాకప్‌లో అభిషేక్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో పంజాబ్ ఆటగాడు 200 స్ట్రైక్ రేట్‌తో 314 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. టీ20ల్లో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా అభిషేక్ కొనసాగుతున్నాడు. దీంతో ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు అభిషేక్‌ను సెలక్టర్లు ఎంపిక చేస్తారని అంతా భావించారు. కానీ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతడిని పరిగణలోకి తీసుకోలేదు. రోహిత్ శర్మ, గిల్, జైశ్వాల్ రూపంలో ఓపెనర్లు అందుబాటులో ఉండడంతో అభిషేక్ వైపు సెలక్టర్లు మొగ్గు చూపున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా 50 ఓవర్ల ఫార్మాట్‌లో శర్మ తన స్కిల్స్‌ను మరింత మెరుగుపరుచుకోవాలని సెలక్టర్లు సూచించినట్లు సమాచారం. అభిషేక్ శక్రవారం ఆసీస్-ఎతో జరిగిన అనాధికారిక వన్డేలో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. ఇది కూడా అతడి ఎంపికపై ప్రభావం చూపించింది. అభిషేక్ శర్మ తన కెరీర్‌లో ఇప్పటివరకు 61 లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడి 35.33 సగటుతో 2,014 పరుగులు చేశాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్ 170గా ఉంది. అదేవిధంగా బౌలింగ్‌లో కూడా 38 వికెట్లు పడగొట్టాడు. అయితే అభిషేక్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే అత్యంత త్వరలోనే వన్డే జట్టులోకి కూడా వచ్చే అవకాశముంది. కాగా భారత వన్డే కెప్టెన్‌గా రోహిత్ శర్మను బీసీసీఐ తప్పించింది. అతడి స్థానంలో శుబ్‌మన్ గిల్‌కు వన్డే జట్టు పగ్గాలను అప్పగించారు.

# హరీష్ రావు కు ఓ అరుదైన వ్యాధి


## తమకు తామే గొప్పగా ఊహించుకుంటున్నారు

## అబద్ధాలను సిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతున్నాడు

## టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ఫైర్

హరీష్ రావు కు ఓ అరుదైన వ్యాధి సోకిందని,ఈ వ్యాది సోకినవారు తమకు తామే గొప్పగా ఊహించుకుంటారని,అబద్ధాలను సిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతారని, టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు.శనివారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ నార్సిసిస్టిక్ వ్యక్తిత్వం అనే ఈ వ్యాది మనుషుల్లో మాత్రమే కనిపించే ఒక అరుదైన డిజార్డర్ (రుగ్మత) అన్నారు.ఏదైనా మంచి జరిగితే, దాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తారు. ఎన్ని అబద్ధాలైనా నిస్సంకోచంగా, నిస్సిగ్గుగా మాట్లాడుతారు. ఈ తరహా నార్సిసిస్టిక్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న వ్యక్తుల్లో కేసీఆర్ ఒకటో నంబరైతే, హరీశ్ రావు రెండో నంబర్.. నోటికొచ్చిన అబద్ధాన్ని అందంగా, అందరూ నమ్మేలా చెప్పడంలో గోబెల్స్‌ని మించిన వంచకులు వీరిద్దరు.ఓవైపు టిమ్స్ హాస్పిటళ్లను అద్భుతంగా తీర్చిదిద్దే పనిలో ప్రభుత్వం ఉంటే.. పబ్లిసిటీ కోసం హరీశ్‌రావు పాకులాడుతున్నదన్నారు..2014 నుంచి 2023 చివరి వరకూ అధికారంలో ఉన్నది వాళ్లే.. జిల్లాకో నిమ్స్ హాస్పిటల్ కడుతామని 2014 మేనిఫెస్టోలో పెట్టారు.. ఏ జిల్లాలో కట్టారు నిమ్స్..?2016 ఫిబ్రవరిలో, అప్పటి గవర్నర్ ఈఎస్ఎల్ఎన్ నరసింహన్ గాంధీ హాస్పిటల్‌లో పర్యటించి, ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం నలువైపులా 4 సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు అప్పుడు ప్రకటించిందు కేసీఆర్..మళ్లీ 2020లో కరోనా వచ్చే వరకు కూడా ఆరోగ్యశాఖను, హాస్పిటళ్లను పట్టించుకున్న పాపానపోలేదు.కోవిడ్ వచ్చాక నగరం చుట్టూ 4 టిమ్స్‌లు అంటూ.. పాత హామీనే కొత్తగా ప్రకటించారు. గచ్చిబౌలి స్టేడియానికి సంబంధించిన ఓ భవనానికి టిమ్స్ అని బోర్డు తగిలించారు.నాలుగు టిమ్స్‌ల్లో ఒక టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామంటూ జబ్బలు చరుచుకున్నారన్నారు..కోవిడ్ తగ్గగానే గచ్చిబౌలి టిమ్స్ మూత పడేశారు.ఇక మిగిలిన 3 టిమ్స్‌ల గురించి 2022 వరకూ అసలు ఊసే లేదు.ప్రజలు, నాటి ప్రతిపక్షం ప్రశ్నించడంతో 2022 ఏప్రిల్‌లో అప్పటి ముఖ్యమంత్రిగారు హడావుడిగా శంకుస్థాపన చేశారు. హాస్పిటళ్ల పేరుతో భూములు బ్యాంకులకు తాకట్టు పెట్టి అడ్డగోలుగా అప్పులు చేశారు. 2023 చివరి వరకూ అధికారంలో వాళ్లే ఉన్నారు.2023లో ఎన్నికలు పూర్తయ్యే నాటికి కనీసం సగం పనులను కూడా పూర్తి చేయలేదు.కానీ, నిర్మాణ వ్యయం అంచనాలను అడ్డగోలుగా పెంచేసి జేబులు నింపుకున్నారని ఆరోపించారు. మేము అధికారంలోకి వచ్చాక అన్ని హాస్పిటళ్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి గారు రివ్యూ చేసి పనులను కొనసాగించాలని ఆదేశించారు.అంచనాల పెంపు అక్రమాలపై విచారణకు ఆదేశించారు.ఓవైపు అక్రమాలపై విచారణ జరిపిస్తూనే, మరోవైపు హాస్పిటళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తయ్యేల చర్యలు తీసుకున్నాం.

## నేడు గగన్ పహాడ్ లో విద్యుత్ సరఫరాల అంతరాయం..



**రాజేంద్రనగర్,అక్టోబర్ 04(సూర్యరేఖ)** గగన్ పహాడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని జై భవాని విద్యుత్ లీడర్ పరిధిలో ఆదివారం వివిధ మరమ్మత్తల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.సెక్షన్ పరిధిలోని జై భవాని, మీనాక్షి ,శాతంరాయి పారిశ్రామిక వాడ విద్యుత్ ఫీడర్ల పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శాతంరాయి పారిశ్రామిక వాడ,జై భవానిగల్లి,గోద్రెజ్ రాంకీ రహదారి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరేముంటుందని ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగ దారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## తల్లిదండ్రులకు మించిన దైవము లేదు..

**ప్రభు పూజారి**



**నాంపల్లి,అక్టోబర్04(సూర్యరేఖ)** విజయదశమి దసరా పర్వదినంను పురస్కరించుకుని తల్లిదండ్రులకు కొత్తబట్టలను అందజేసి పాదపూజ చేసి హారతి ఇచ్చి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం సహ కార్యదర్శి ప్రభు పూజారి వారి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ..తల్లిదండ్రులకు మించిన దైవం లేదని,వారి తరువాతనే ఏ దైవమైన అన్నారు.ఈ పండుగ చెడుపై మంచి అబద్ధంపై సత్యం,అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటామన్నారు.విజయదశమి పండగ జరుపుకునే విషయంలో అనేక పురాణ కథలు ఉన్నాయని,వాటిల్లో ఒకటి శ్రీరాముడు రావణుడిని సంహరించి లంకను జయించాడు కనుక ఆ రోజు ధైర్యం శౌర్యం విజయానికి ప్రతీకగా రావణ దహనం చేసి దసరా వేడుకలను జరుపుకుంటామన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన కర్తవ్యం

**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,అక్టోబర్04(సూర్యరేఖ) :** ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన కర్తవ్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు.ట్విట్టర్ పోస్టుకి స్పందించి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డు సాయి వాల్మీకినగర్ కాలనీవాసులు సమస్యలను ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కు ట్యాగ్ చేశారు.విషయం తెలిసిన స్థానిక నాయకుడు హరీష్ గౌడ్ చొరవతో కాలనీవాసులు శనివారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కలిశారు.ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కమిషనర్ కు ఫోన్ చేసి వీలైనంత త్వరగా వారి రోడ్డు సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు.ట్వీట్ చేసిన రెండు రోజుల్లోనే స్పందించి వారి సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని తెలియ జేయడంతో పాటు సమస్య తమ దృష్టికి సోషల్ మీడియా వేదిక ద్వారా వచ్చినా అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఇదివరకే రూ.100 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి,దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే వివరించారు. ఇంకా నియోజకవర్గం అభివృద్ధికి అనేక కార్యక్రమాలు రూపొందించి వాటిని పునరుద్ధరిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు హరీష్ గౌడ్,కాలనీ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి,బాలాజీ లోకేష్,రాజశేఖర్ గౌడ్,సూర్య ప్రకాష్,రాకేష్,అనిల్,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# టిమ్స్ పాలిటిక్స్
# బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

**హైదరాబాద్ :** ఆరోగ్య రంగంలో తెలంగాణను నిర్వీర్యం చేశారని ప్రభుత్వంపై హరీష్ రావు విరుచుకుపడ్డారు. ఎల్బీన గర్‌లో టిమ్స్ ఆస్పత్రి నిర్మాణాన్ని హరీష్ రావు పరిశీలించారు. వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆసుపత్రుల పనులు యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని .. కేసీఆర్ హయాంలో ప్రారంభమైన నిర్మాణం ఇంకా సాగుతోందన్నారు. లేదంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. వందేళ్ల ముందు చూపు కేసీఆర్ ది అయితే, మంద బుద్ధి కాంగ్రెస్ పార్టీదన్నారు. రెండేళ్లుగా టిమ్స్ ఆసుపత్రులను పడావు పెట్టారని.. కేసీఆర్ మీద కక్షతో ఆసుపత్రులపై పగ పెంచుకోవడం దారుణమన్నారు. కరోనా తర్వాత వందేళ్ల ముందు చూపుతో హైద్రాబాద్ చుట్టూ నలువైపులా నాలుగు టిమ్స్ ఆసుపత్రులు నిర్మించాలని కేసీఆర్ తలపెట్టారని.. టిమ్స్ లతో పాటు, నిమ్స్ రెండు వేల పడకల ఆసుపత్రి నిర్మించాలని శంకుస్థాపన చేశారన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు పని చేసినా నిజాం కాలంలో కట్టిన గాంధీ, ఉస్మానియా, కింగ్ కోఠి ఆసుపత్రులే ఉన్నాయని.. అందుకే పనులు ప్రారంభించిన కేసీఆర్ దాదాపుగా పూర్తి చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు ముందుకు పోవడం లేదు.. భూసేకరణ, టెండర్లు, డిజైన్లు పూర్తి చేసింది, నిధులు ఇచ్చింది... సెల్లార్ తో కలుపుకొని 6 అంతస్తుల భవనం ఎల్బీ నగర్ టిమ్స్ పనులను బిఆర్ఎస్ పూర్తి చేసింది. కానీ అప్పటి నుండి రెండేళ్లలో 5 అంతస్తులు మాత్రమే పూర్తి చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండి ఉంటే ఆసుపత్రి పనులు ప్రారంభమై, ప్రజలకు సేవలు అందించేందన్నారు. మేము మహేశ్వరం నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీ శాంక్షన్ చేస్తే, జీవో జారీ చేస్తే, దాన్ని రద్దు చేసారు. శంకుస్థాపన చేసిన కాలేజీని రద్దు చేసి, టిమ్స్ ఎల్బీ నగర్ లో విలీనం చేశారన్నారు. వరంగల్ హెల్త్ సిటీ, హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. బస్తీ దవాఖానలను ఆపేశారన.?. జూబ్లీహిల్స్ ప్రజలకు ఏం చెబుతారని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు, బతుకమ్మ చీరెలు ఆపేశారు.. కేసీఆర్ ప్రారంభించిన పథకాలను





ఆపడం తప్పు, మీరు చేస్తున్నదేం లేదన్నారు.

**హరీష్‌కు కాంగ్రెస్ కౌంటర్**

జూబ్లీహిల్స్ ఎన్నికల వచ్చే సరికి హరీష్ రావు కు సమస్యలు గుర్తుకు వచ్చాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. నగర ప్రజలను పక్కదారి పట్టించడానికి ఆయన హడావిడి మొదలు పెట్టాడని మండిపడ్డారు. కొత్త పేట టిమ్స్ హాస్పిటల్ దగ్గర హరీష్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు షో చేశారని.. హాస్పిటల్ నిర్మాణం జరగడం లేదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.. పదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రులను ఎందుకు నిర్మించలేదో హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. అధికారం పోవడానికి యేడాది ముందు టిమ్స్ హాస్పిటల్స్ కు టెండర్లు పిలిచారు.. మా ప్రభుత్వం వచ్చాక ముఖ్మమంత్రి వీటిని నిర్మాణంపైన ప్రత్యేక ద్రుష్టి సారించారు.. అన్ని ఆస్పత్రుల నిర్మాణం దాదాపుగా 90 శాతం పూర్తౌందన్నారు. సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ హంగులతో పాటు అత్యాధునిక వైద్య పరికరాలు,ఆధునిక ఆపరేషన్ థియేటర్లను నిర్మిస్తున్నామని.. విదేశాల నుంచి వైద్య పరికరాలు రావాల్సి ఉండటం వల్ల ప్రారంభోత్సవానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. పేరు కోసం ఆదరాబాదరా గా ఆస్పత్రులను ప్రారంభించాలనుకోవడం లేదని.. ఉస్మానియా ఆస్పత్రి వరదల్లో మునిగిపోయినా కనీసం పట్టించుకోలేదు... మా ముఖ్యమంత్రి గోషా మహల్ అత్యాధునిక సౌకర్యాలతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.. కాంట్రాక్టు సంస్థ ఇప్పటికే నిర్మాణ పనులు మొదలు పెట్టిందని గుర్తు చేశారు. ప్రభుత్వాస్పత్రులను పదేళ్ల పాటు గాలికి వదిలేసి ఇప్పుడు హరీష్ రావు మాకు పాఠాలు చెపుతున్నాడని హరీష్ రావు,కేటీఆర్ ఎన్ని కుప్పి గంతులు వేసినా జూబ్లీహిల్స్ ప్రజలు పట్టించుకోరని ఆది శ్రీనివాస్ అన్నారు.

# ఆపరేషన్ కొండాపూర్
# 3,600 కోట్ల స్థలాలకు రక్షణ

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, కబ్జాలకు గురైన భూములను రక్షించే ప్రక్రియను హైడ్రా విజయవంతంగా చేస్తోంది. హైడ్రా అధికారులు చేపడుతున్న కఠిన చర్యలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్‌లో ఏకంగా రూ.3,600 కోట్ల విలువైన 36 ఎకరాలను హైడ్రా అధికారులు రక్షించారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు 'హైడ్రా' సంస్థ భారీ ఎత్తున కూల్చివేతల ఆపరేషన్ చేపట్టింది. ఈ కూల్చివేతలు కేవలం ప్రభుత్వ ఆస్తిని రక్షించడం మాత్రమే కాకుండా, భూ కబ్జాదారులకు బలమైన హెచ్చరికగా నిలిచాయి. ఆర్టీఏ కార్యాలయం పక్కనే ఉన్న భిక్షపతి నగర్ ఏరియాలో ఆపరేషన్ కొండాపూర్ హైడ్రా చేపట్టింది. సర్వే నంబర్ 59లో ఉన్న ఈ 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కొంతమంది వ్యక్తులు ఆక్రమించారు. తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. వ్యాపార కార్యకలాపాలు చేపట్టారు. దీనిపై హైడ్రాకు అనేక ఫిర్యాదులు వచ్చారు. ఈ ఫిర్యాదులతో కదలిన అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పకడ్బందీగా ఆక్రమణలు తొలగించారు. దీనిపై హైకోర్టులో కేసు నడుస్తోంది. అయితే ఈ విచారణలో భాగంగా ఆక్రమణలు తొలగించాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు హైడ్రా సిబ్బంది ఈ ఆక్రమణల తొలగింపును అత్యంత పకడ్బందీగా చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు, ఆ ప్రాంతంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారుపూర్తి బందోబస్తుతో ఆపరేషన్ చేపట్టిన అధికారులు ఆ ప్రాంతంలోకి ఎవరినీ అనుమతించలేదు. దాదాపు రెండు కిలోమీటర్ల పరిధిలో కారిడార్లు ఏర్పాటు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించారు. అది ప్రభుత్వ భూమి అని చెప్పే బోర్డులు ఏర్పాటు చేశారు. చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు.



**రూ. 3,600 కోట్ల విలువైన భూమి కబ్జా వెనుక ఆంతర్యం**

కొండాపూర్ ప్రాంతం హైదరాబాద్ నగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అత్యంత విలువైన స్థిరాస్తి మార్కెట్‌లలో ఒకటి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నంబర్ 59లోని ఈ 36 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ దాదాపు రూ. 3,600 కోట్లు ఉంటుందని అంచనా. హైడ్రా చేపట్టిన ఈ ఆక్రమణల తొలగింపులో మరో కోణం వెలుగు చూసింది. తమ భూములు గత 60 ఏళ్లుగా తమ అధీనంలోనే ఉన్నాయని కొంతమంది రైతులు చెబుతున్నారు. భూమిని ఆక్రమించుకున్న కొందరు వ్యక్తులు, వ్యాపారం చేసుకుంటున్న వారు, తాత్కాలిక షెడ్లు వేసుకున్న వారు కాకుండా, ఈ భూమిపై తమకు హక్కు ఉందని రైతులు చెబుతున్నారు. అధికారులు హైకోర్టు తీర్పు మేరకు చర్యలు చేపట్టినప్పటికీ, రైతుల 60 ఏళ్ల అధీనంపై ఉన్న వాదన చట్టపరమైన సవాళ్లకు దారి తీసే అవకాశం ఉంది. అయితే, ఈ ఆక్రమణ తొలగింపు చర్య హైకోర్టు ఆదేశాల మేరకు జరగడంతో, ప్రభుత్వపరంగా పాలనాపరమైన చర్యలు వేగంగా పూర్తయ్యాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో భూ వివాదాల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు హైడ్రాను పటిష్టం చేసింది. ఎన్ని వివాదాలు, సమస్యలు వచ్చినా ముందుకెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

# అక్రమ బర్మావాసులను పంపించాలి

**రంగారెడ్డి :** బాలాపూర్ ప్రాంతంలో బర్మావాసులు నివసిసు_న్నారు. రిఫ్యూజీ అంటే వేరే దేశం నుండి వలస వచ్చి భారత దేశం లో జన జీవనం కొనసాగించటం. వారికి భార త దేశ ఆధార్ కార్డ్ , ఓటరు కార్డ్ లు వుండకుడదు. వాటిని వారు అక్రమంగా పొందితే భారత దేశ సంస్కృతి ప్రకారం నేరస్తులు అవుతారు. వారికి కోవా సంస్థ అన్ని సహాయ సహ కారాలు అందిస్తున్నది. వారు భారత దేశం లోని బాలాపూర్ ప్రాం తంలో దాదాపు నాలుగు వేల నుండి ఆరు వేల వరకు ఉం టున్నట్లు సమాచారం. వారు పని చేసుకొని లేదా కూరగాయలు అమ్ముకొని తమ జీవనం కోన సాగించాలి. వారు ఇక్క డ ఎలాంటి ఆస్తులు కొనటం గానీ అమ్మటం కానీ కొనసాగించరాదు. దీనికి విరుద్ధంగా కొందరు బర్మా దేశం నుండి అక్ర మంగా వలస వచ్చి కలకత్తా నుండి హైదరాబాద్ చేరుకొని ద్విచక్ర వాహనం చెల్లుబాటు అయిన వాటిని కొనుగోలు చేసి వాటిని కచ్ర రిక్షా మార్చి రాత్రిళ్ళు తిరుగుతూ వస్తున్నారు. ఈ మధ్య కాలం లో కొన్ని ద్వి చక్ర వాహనాలు మాయం అవ్వటం జరిగింది కానీ అధికారులు బర్మా వాసుల పై దృష్టి సారించడం లేదు .వారు ఇదే అదను చూసుకొని అక్రమాలకు పాల్పడుతూ ఉన్నట్లు సమాచారం. వారు ఉన్న ప్రదేశంలో ఎవ్వరు పోలేరు అలాంటి పరిస్తులు ఉన్నాయి అలాగే వీరిలో ఐఎస్ఐ ఏజెంట్లు ఉండటం కూడా జరిగింది. నిందితులను అరెస్ట్ కూడా చేయటం జరిగింది . కొందరు ఆధార్చ, ఓటర్ కార్డు పొందటం తో వారి పై కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కుంటరలించారు. ఈ మధ్య కాలం లో మహేశ్వరం ఎమ్మెల్యే గా పోటీ చేసిన బీజేపీ అభ్యర్ధి అందేలా శ్రీరాములు ఆఫీస్ పరిసర ప్రాంతంలో ఇద్దరు బైక్ కం రిక్షా లు వేసుకొని అనుమానాస్పదంగా తచ్చాడుతూ ఉండటంతో స్థానికులు పట్టుకొని మీర్పేట పోలీసులకు అప్పగించారు. ఆ యన స్వయంగా బాలాపూర్ రోహిన్యా కాలనీ చేరుకొని ధర్నా చేశారు. వారిని ఇక్కడి నుండి వెళ్లగొట్టాలి లేకుంటే చాలా క్లిష్ట పరిణామాలు జరుగుతాయి అని అన్నారు ఇప్పటి అయిన అధికారులు వారు వాడే వాహనాలను సీజ్ చేసి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలిని శ్రీరాములు డిమాండ్ చేసారు.

## జీఎస్టీ తగ్గించకుంటే..నేరుగా ఫిర్యాదు చేయవచ్చు..

**ఫోన్ కాల్ 1915..వాట్సాప్ 8800001915 నంబర్ అందుబాటులోకి**




**రాజేంద్రనగర్,అక్టోబర్04(సూర్యరేఖ)** జీఎస్టీ తగ్గించకుంటే నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.. కేంద్రం వస్తు సేవల పన్నులో కొన్ని స్లాబ్లను ఎత్తివేసింది.కొన్ని వస్తువులకు పన్ను తగ్గించింది. తగ్గించిన ధరల మేరకు వినియోగదారులకు వస్తు సేవలు లభిస్తున్నాయా లేదా అనే అంశంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.ఇందుకు సంబంధించి వినియోగదారుల నుంచి ఫిర్యాదుల స్వీకరణకు1915 టోల్ ఫ్రీ నంబర్ వాట్సాప్ 88000 01915 నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వ్యాపారులు తగ్గింపు ధరలను అమలు చేయకుంటే ఈ నంబర్లలో ఫిర్యాదు చేయవచ్చని సూచించింది. ఈ మేరకు సీబీఐసీ ఓ ప్రకటన విడుదల చేసింది.ఈ కామర్స్ సంస్థలు కూడా తగ్గిన వస్తు సేవల పన్ను విధానం మేరకు సరకులు అందిస్తున్నాయా లేదా అన్న విషయంపై కేంద్రం దృష్టి సారించింది.ప్రజలు అధికంగా వినియోగించే 54 రకాల ఉత్పత్తుల ధరల్లో వచ్చిన మార్పులపై నివేదికలు ఇవ్వాలని జీఎస్టీ అధికారులకు కేంద్ర ఆర్థికశాఖ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఇద్దరు ఎమ్మెల్యేల వాదనలు పూర్తి..




**రాజేంద్రనగర్,అక్టోబర్04(సూర్యరేఖ)** పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల ఫిర్యాదుకు సంబంధించి తెలంగాణ స్పీకర్ సమక్షంలో ఇద్దరు ఎమ్మెల్యేలు టి.ప్రకాష్‌గౌడ్,కాలే యాదయ్య,ల విచారణ పూర్తయింది.పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరఫున ఇద్దరు న్యాయవాదులు హాజరై..ఎమ్మెల్యేలు టి.ప్రకాష్‌గౌడ్,కాలే యాదయ్య ను క్రాస్ ఎగ్జామినేషన్‌లో అనేక ప్రశ్నలు వేశారు.పార్టీ మారినట్లు అనేక ఆధారాలున్నాయని,అనర్హత వేటు పడాల్సిందేనని న్యాయవాదులు వాదించారు.అయితే తాము పార్టీ మారలేదని బీఆర్ఎస్‌లోనే ఉన్నామని ఎమ్మెల్యేలు సమాధానమిచ్చారు.తమ నియోజకవర్గాల అభివృద్ధికే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశామని చెప్పారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఇరు వర్గాల వాదనలు విన్నారు.వీరిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది.

## రేవంత్ రెడ్డి పక్కా దొంగనే..
## నిప్పులు చెరిగిన హైడ్రా బాధితులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాసులకు హైడ్రా కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. అర్ధరాత్రి వేళ బస్తీలపై హైడ్రా బుల్డోజర్లు విరుచుకు పడుతున్నాయి. నిరుపేదల గుడిసెలను, రేకుల ఇండ్లను నేలమట్టం చేస్తూ.. వారి కడుపును కొడుతున్నారు హైడ్రా అధికారులు. మొన్న బతుకమ్మ పండుగ మొదటి రోజే గాజుల రామారంలో కూల్చివేతలు చేపట్టి పేదలకు నిలువ నీడ లేకుండా చేసిన హైడ్రా సిబ్బంది.. నేడు దసరా పండుగ తెల్లారే కొండాపూర్‌లో నిరుపేదలకు చెందిన పలు నిర్మాణాలను తొలగించారు.కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. శనివారం తెల్లవారుజామునే బుల్డోజర్లు, ప్రొక్లైన ర్లతో వచ్చిన అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు.ఈ సందర్భంగా బాధిత మహిళలు సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైడ్రా అధికారులపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి దొంగ కాబట్టే చీకట్ల వచ్చి ఇండ్లు కూలగొట్టిండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరా గాంధీ ఇచ్చిన భూములు కాంగ్రెస్ ప్రభుత్వమే లాక్కుంటుంది. రేవంత్ రెడ్డి పక్కా దొంగ కాబట్టే.. తెల్లవారుజామున 4 గంటలకు మా ఇండ్లపైకి హైడ్రా బుల్డోజర్లను పంపించాడని ధ్వజమెత్తారు.చివరకు రేవంత్ రెడ్డి మెడలో చెప్పుల దండలు వేస్తాము అని మహిళలు మండిపడ్డారు. ఈ భూమి అప్పట్లో ఫ్యామిలీ ప్లానింగ్ చేసుకుంటే ఇందిరా గాంధీ ఇచ్చింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడు అని మహిళలు కన్నీరు పెట్టుకున్నారు.

## పొన్నంపై అంజన్ ఆగ్రహం

**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై సొంత పార్టీ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య విభేదాలు వెలుగుచూస్తున్నాయి. జూబ్లీహిల్స్ టిక్కెట్ కోసం అంజన్ కుమార్ యాదవ్ ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు, హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నారు.ఉప ఎన్నికల్లో స్థానికులకు అవకాశం ఉంటుందని, బయటి నుంచి దిగుమతి ఉండదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై అంజన్ కుమార్ యాదవ్ స్పందించారు. పార్టీలో పొన్నం ప్రభాకర్ కంటే తాను సీనియర్ నాయకుడినని చెప్పారు. జూబ్లీహిల్స్ టిక్కెట్ ఎవరికి అనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని, పొన్నం ప్రభాకర్ కాదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబం నుంచి ఒకరికి మించి ప్రజాప్రతినిధులుగా ఉన్నారని కూడా ఆయన గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మావతి, కోమటిరెడ్డి సోదరులు, మల్లు భట్టివిక్రమార్క, ఆయన అన్న మల్లు రవి, వివేక్ కుటుంబంలో ఆయన మంత్రిగా ఉంటే కొడుకు ఎంపీగా, సోదరుడు ఎమ్మెల్యేగా ఉన్నారని గుర్తు చేశారు. తన కుమారుడు ఎంపీగా ఉన్నంత మాత్రాన తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉండాలని మహమూద్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి ఉప ముఖ్యమంత్రిని, హోంమంత్రిని చేశారని గుర్తు చేశారు. నాయిని నర్సింహారెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి హోంమంత్రిని చేశారని అంజన్ కుమార్ యాదవ్ గుర్తు చేశారు.

## బిజినెస్

### తగ్గినట్లే తగ్గి మళ్లీ చురకలు అంటిస్తున్న బంగారం ధరలు



ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా... మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, త్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ ప్రియులకు భారీ షాక్ తగిలింది. నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ. 1,08, 650 ఉండగా.. నేడు రూ. 800 పెరిగి రూ. 1, 09, 450గా ఉంది. ఇక నిన్న 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ. 1,18, 530 గా ఉంది. నేడు రూ. 870 పెరిగి రూ. 1, 19, 400 గా ఉంది. కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

### వాట్సాప్‌ను మించిన ఫీచర్స్‌తో స్వదేశీ యాప్ అరట్టై




వాట్సాప్ ప్రతిఒక్కరి ఫోన్లలో ఖచ్చితంగా ఉండే యాప్. మెసేజింగ్ యాప్స్ లో ప్రస్తుతం నంబర్ వన్ స్థానంలో ఉంది. దీనికి పోటీగా చాలా యాప్స్ వచ్చాయి కానీ నిలబడలేక పోయాయి. కాగా ఇప్పుడు వాట్సాప్‌ను బీట్ చేసేందుకు దేశీయ కంపెనీ జోహోకు చెందిన అరట్టై మెసేజింగ్ యాప్ వచ్చింది. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ లాంటి వ్యక్తి స్వయంగా ప్రమోట్ చేయడంతో అరట్టై పేరు వార్తల్లో నిలుస్తోంది. ఇప్పటికే దీనిని ప్లే స్టోర్ లో 50 లక్షలకు పైగా మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. ఫీచర్స్ లోనూ వాట్సాప్ కు మించి ఇందులో ఉండటంతో చాలా మందిని అరట్టై ఆకర్షిస్తోంది. అరట్టైలో మీటింగ్స్ పెట్టుకోవచ్చు. ఈ ఆప్షన్ వాట్సాప్ లోనూ ఉంది. కానీ అరట్టైలో పూర్తైన మీటింగ్స్ సమాచారం కూడా సేవ్ అవుతుంది. అదే విధంగా ఇందులో మీడింగ్స్ ముందే షెడ్యూల్ చేసుకోవచ్చు. వాట్సాప్ గ్రూపుల్లో ట్యాగ్ చేస్తే ఆ గ్రూప్ ఓపెన్ చేసి చూడాలి. కానీ అరట్టై లో మిమ్మల్ని ట్యాగ్ చేస్తూ చేసిన సందేశాలన్నీ ఒకేదగ్గర ఉంటాయి. కాబట్టి ప్రతి గ్రూప్ ఓపెన్ చేయాల్సిన అవసరం ఉండదు. వాట్సాప్ లో సేఫ్టీ ఉన్నప్పటికీ యూజర్ల డేటాను టార్గెట్ అడ్వర్టైజింగ్ కు వినియోగించుకుంటుంది. కానీ అరట్టై అలా డేటాను వినియోగించుకోదు. వాట్సాప్ లో మెటా ఏఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. దాని వల్ల ఏఐ ఇంటరాక్షన్ కారణంగా ఇబ్బంది కలుగుతుంది. కానీ అరట్టై లో ఏఐ లేకపోవడం వల్ల యాప్ సింపుల్ గా, యూజర్ ఫ్రెండ్లీగా ఉండే అవకాశం ఉంది.

# మ్యూచువల్ ఫండ్స్‌లో మరో 12 కొత్త పథకాలు



ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో మరో 12 కొత్త ఫండ్స్ అందుబాటులోకి వస్తున్నాయి. వాటితో పాటుగా 3 స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఎస్ఎఫ్ఐ)లు సైతం ఉన్నాయి. ఇప్పటికే పలు స్కీమ్స్ సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. తమ కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఉన్న గ్యాప్స్ పూరించేందుకు కొత్త స్కీమ్స్ లాంచ్ చేస్తున్నట్లు మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ప్రకటించాయి. న్యూ ఫండ్ ఆఫర్ ద్వారా మార్కెట్లకు కొత్త తరం ఫండ్స్ తీసుకొస్తున్నట్లు పేర్కొన్నాయి. మరి ఏ స్కీమ్ ఎప్పుడు వస్తుంది? క్యాసిఫ్ హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే మొదలైంది. అక్టోబర్ 9వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇక అల్టివా హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్, మ్యాగ్నమ్ హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. కోటక్ నిఫ్టీ 200 మూమెంటమ్ 30 ఈటీఎఫ్, డీఎస్‌పీ నిఫ్టీ 500 ఫ్లెక్సీ క్యాప్ క్విలిటీ 30 ఈటీఎఫ్ స్కీమ్స్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 6వ తేదీతో ముగుస్తోంది. జిరోధా నిఫ్టీ 50 ఈటీఎఫ్ సబ్‌స్క్రిప్షన్ 10వ తేదీతో ముగుస్తుంది. వాటితో పాటుగా జియో బ్లాక్ రాక్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్, ద వెల్త్ కంపెనీ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్స్ వరుసగా అక్టోబర్ 7వ తేదీ, అక్టోబర్ 8వ తేదీల్లో ముగుస్తున్నాయి. సెక్టోరల్ ఫండ్ కేటగిరీలో మోతీలాల్ ఓస్వాల్ కన్సంప్షన్ ఫండ్, ఇన్వెస్కో ఇండియా కన్సంప్షన్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 15, 17వ తేదీల్లో ముగుస్తున్నాయి. ద వెల్త్ కంపెనీ ఎథికల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రూ కాంగ్లమరేట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 9, 17 తేదీల్లో ముగుస్తున్నాయి. ద వెల్త్ కంపెనీ ఆర్బిట్రేజ్ ఫండ్, ద వెల్త్ కంపెనీ లిక్విడ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 8వ తేదీన ముగుస్తుంది. జిరోధా నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 10వ తేదీతో ముగుస్తుంది. ఈ ఫండ్ హౌస్ అందిస్తోన్న ఏకైక డైరెక్ట్ ప్లాన్ ఇదే. మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది. ఈ కథనం కేవలం సమాచారం అందించేందుకే. కానీ, ఎలాంటి పెట్టుబడులను ప్రోత్సహించడం లేదు. అలాగే కొత్తగా మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకునే వారు న్యూ ఫండ్ ఆఫర్‌కి దూరంగా ఉండాలని మార్కెట్ నిపుణులు సూచిస్తుంటారు. సరైన అవగాహన లేకుండా పెట్టుబడులు పెడితే నష్టపోవచ్చు. గతంలో వచ్చిన రాబడులు భవిష్యత్తులో వస్తాయని గ్యారెంటీ ఉండదు.

# అదిరిపోయే ఫీచర్లతో 2025 థార్



ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ ఎస్‌యూవీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'థార్ 2025' కొత్త మోడల్‌ను శుక్రవారం మార్కెట్లోకి విడుదల చేసింది. ఆకర్షణీయమైన డిజైన్, అత్యాధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త థార్ ప్రారంభ ధరను రూ.9.99 లక్షలుగా (ఎక్స్-షోరూమ్) నిర్ణయించింది. పట్టణ ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా మార్చడంతో పాటు, వారాంతపు ఆఫ్-రోడ్ అడ్వెంచర్లను ఇష్టపడే వారిని లక్ష్యంగా చేసుకుని ఈ ఎస్‌యూవీని తీర్చిదిద్దినట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది.ఈ కొత్త మోడల్‌లో టెక్నాలజీ, కంఫర్ట్‌కు పెద్దపీట వేశారు. ఇందులో 26.03 సెంటీమీటర్ల హెచ్‌డీ ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్‌ను అమర్చారు. ఇది ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లేలకు సపోర్ట్ చేస్తుంది. స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ కోసం టైప్-సి యూఎస్‌బీ పోర్టులను కూడా అందించారు. ప్రయాణంలో టైర్ల దిశను తెలియజేసే టైర్ డైరెక్షన్ మానిటరింగ్ సిస్టమ్, అడ్వెంచర్ ప్రియుల కోసం రేసింగ్ ట్యాబ్, ఆల్టిమీటర్, ట్రిప్ మీటర్ వంటి వివరాలను అందించే 'అడ్వెంచర్ స్టాట్స్ జెన్ ××' ఫీచర్‌ను కూడా పొందుపరిచారు.ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈసారి అనేక మార్పులు చేశారు. ముఖ్యంగా వెనుక వరుసలో కూర్చునే వారి కోసం రియర్ ఏసీ వెంట్లను ఏర్పాటు చేశారు. డ్రైవర్ సౌకర్యం కోసం స్లైడింగ్ ఆర్మ్‌రెస్ట్, ఆటోమేటిక్ వేరియంట్లలో డెడ్ పెడల్ వంటివి ఇచ్చారు. డోర్-మౌంటెడ్ పవర్ విండోస్, రియర్-వ్యూ కెమెరా డ్రైవింగ్‌ను మరింత సులభతరం చేస్తాయి.ఈ సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ సీఈఓ నళినీకాంత్ గొల్లగుంట మాట్లాడుతూ, "థార్ కేవలం ఒక ఎస్‌యూవీ మాత్రమే కాదు, ఇది స్వేచ్ఛకు, సాహసానికి ఒక ప్రతీక. వినియోగదారుల అభిప్రాయాలకు మేము ఎల్లప్పుడూ విలువ ఇస్తాం. వారి అవసరాలకు అనుగుణంగానే ఈ కొత్త థార్‌ను రూపొందించాం" అని తెలిపారు. కొత్త డిజైన్, స్మార్ట్ టెక్నాలజీ, మెరుగైన సౌకర్యాలతో ఈ మోడల్ పట్టణ, ఆఫ్-రోడ్ సెట్టింగ్‌లలో అద్భుతమైన డ్రైవింగ్ అనుభూతిని అందిస్తుందని ఆయన వివరించారు.

## ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా గిల్, టీ20లకు సూర్య సారథ్యం..

# వన్డేల్లోకి రోహిత్, కోహ్లీ



**ముంబై :** ఆస్ట్రేలియాతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు చెందిన భారతీయ జట్టును ప్రకటించారు. టీమిండియా వన్డే జట్టుకు శుభమన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. ఇక టీ20 సిరీస్ మ్యాచ్‌లకు సూర్యకుమార్ యాదవ్ సారధ్య బాధ్యతలను నిర్వర్తిస్తాడు. ఆస్ట్రేలియా, ఇండియా మధ్య మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. అక్టోబర్-నవంబర్ నెలల్లో ఆ మ్యాచ్‌లు ఉంటాయి. సీనియర్స్ మెన్స్ సెలక్షన్ కమిటీ భారత బృందాన్ని ఎంపిక చేసింది. అయితే వన్డేల్లో సీనియర్ క్రికెటర్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి ఛాన్స్ దక్కింది. ఆ ఇద్దర్నీ ఆసీస్‌తో సిరీస్‌కు ఎంపిక చేశారు. ఇక వైస్ కెప్టెన్సీ బాధ్యతలను శ్రేయాస్ అయ్యర్‌కు అప్పగించారు. వన్డేలకు వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఎంపికయ్యాడు. వన్డే టీమ్‌లో నితీశ్, సుందర్, కుల్దీప్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్షదీప్, ప్రసిద్ధ కృష్ణ, ధ్రువ్ జురెల్ , జైస్వాల్ కూడా ఉన్నారు. ఆసీస్‌తో జరిగే టీ20 సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్ సారధ్య బాధ్యతలు చేపట్టనున్నాడు. ఆ జట్టులో అభిషేక్ శర్మ, గిల్, తిలక్ వర్మ, నితీశ్, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, బుమ్రా, అర్షదీప్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ సాంసన్, రింకూ సింగ్, సుందర్ ఉన్నారు. అయితే వన్డే జట్టుకు స్పీడ్ బౌలర్ బుమ్రాను ఎంపిక చేయలేదు. తొలుత వన్డేలు జరుగుతాయి. అక్టోబర్ 19వ తేదీన పెర్త్‌లో ఫస్ట్ వన్డే, అడిలైడ్‌లో 23న రెండో వన్డే, 25న సిడ్నీలో మూడో వన్డే ఆడనున్నారు. తొలి టీ20 అక్టోబర్ 29వ తేదీన కెనబెరాలో జరగనున్నది. మెల్‌బోర్న్‌లో రెండో టీ20 అక్టోబర్ 31వ తేదీన, మూడవ మ్యాచ్ నవంబర్ 2న హెూబర్ట్‌లో, నాలుగో టీ20 గోల్డ్ కోస్టులో నవంబర్ 6న, 5వ టీ20 బ్రిస్బేన్‌లో నవంబర్ 8వ తేదీన ఆడుతారు.
కెప్టెన్సీ మార్పు గురించి రోహిత్ శర్మకు తెలియజేసినట్లు చీఫ్ సెలెక్టర్ అగార్కర్ తెలిపారు.

### ఫస్ట్ టెస్టులో విండీస్ విలవిల.. ఇన్నింగ్స్ 140 రన్స్ తేడాతో ఇండియా విక్టరీ




**అహ్మదాబాద్:** వెస్టిండీస్‌తో జరిగిన ఫస్ట్ టెస్టులో ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. అహ్మదాబాద్ టెస్టులో ఇన్నింగ్స్ 140 రన్స్ తేడాతో గిల్ సేన గెలుపొందింది. ఇవాళ రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ కుప్పకూలింది. కేవలం 146 పరుగులకే ఆలౌటైంది. మూడో రోజు ఉదయం ఆట ప్రారంభానికి ముందే ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయడంతో.. వెస్టిండీస్ బ్యాటింగ్ ప్రారంభించింది. ఫస్ట్ సెషన్‌లోనే భోజన విరామ సమయానికి ముందు విండీస్ అయిదు వికెట్లను కోల్పోయింది. భారత స్పిన్నర్లు విండీస్ బ్యాటర్లకు దడపుట్టింది. స్పిన్‌కు అనుకూలిస్తున్న అహ్మదాబాద్ పిచ్‌పై రెండో ఇన్నింగ్స్‌లో చెలరేగిపోయారు. విండీస్ బ్యాటర్లు చాలా ఈజీగా తమ వికెట్లను సమర్పించుకున్నారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్దీప్ రెండు వికెట్లు తీసుకున్నారు. విండీస్ బ్యాటర్లలో అథనేజ్ 38, గ్రీవ్స్ 25 రన్స్ చేశారు.

## స్పోర్ట్స్

### పాపం అభిషేక్ శర్మ.. ఊహించని షాకిచ్చిన బీసీసీఐ!?




భారత వన్డే జట్టులోకి ఎంట్రీ ఇవ్వాలనుకున్న యువ సంచలనం అభిషేక్ శర్మకు నిరాశే ఎదురైంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో అభిషేక్‌కు చోటు దక్కలేదు. రెగ్యూలర్ ఓపెనర్లుగా శుబ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఉండగా.. బ్యాకప్ ఓపెనర్‌గా యశస్వి జైశ్వాల్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. జైశ్వాల్ చివరగా ఈ ఏడాది ఫిబ్రవరిలో భారత తరపున వన్డేల్లో ఆడాడు. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి అతడిని పక్కన పెట్టారు. మళ్లీ ఇప్పుడు ఆసీస్‌తో సిరీస్‌కు ఈ ముంబై ఆటగాడికి సెలక్టర్లు తిరిగి పిలుపునిచ్చారు.

అభిషేక్ వెయిట్ చేయాల్సిందే..

అయితే అభిషేక్ శర్మ ప్రస్తుతం వైట్ బాల్ క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. ఇటీవల ముగిసిన ఆసియాకప్‌లో అభిషేక్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో పంజాబ్ ఆటగాడు 200 స్ట్రైక్ రేట్‌తో 314 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. టీ20ల్లో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా అభిషేక్ కొనసాగుతున్నాడు. దీంతో ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు అభిషేక్‌ను సెలక్టర్లు ఎంపిక చేస్తారని అంతా భావించారు. కానీ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతడిని పరిగణలోకి తీసుకోలేదు. రోహిత్ శర్మ, గిల్, జైశ్వాల్ రూపంలో ఓపెనర్లు అందుబాటులో ఉండడంతో అభిషేక్ వైపు సెలక్టర్లు మొగ్గు చూపున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా 50 ఓవర్ల ఫార్మాట్‌లో శర్మ తన స్కిల్స్‌ను మరింత మెరుగుపరుచుకోవాలని సెలక్టర్లు సూచించినట్లు సమాచారం. అభిషేక్ శక్రవారం ఆసీస్-ఎతో జరిగిన అనాధికారిక వన్డేలో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. ఇది కూడా అతడి ఎంపికపై ప్రభావం చూపించింది. అభిషేక్ శర్మ తన కెరీర్‌లో ఇప్పటివరకు 61 లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడి 35.33 సగటుతో 2,014 పరుగులు చేశాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్ 170గా ఉంది. అదేవిధంగా బౌలింగ్‌లో కూడా 38 వికెట్లు పడగొట్టాడు. అయితే అభిషేక్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే అత్యంత త్వరలోనే వన్డే జట్టులోకి కూడా వచ్చే అవకాశముంది. కాగా భారత వన్డే కెప్టెన్‌గా రోహిత్ శర్మను బీసీసీఐ తప్పించింది. అతడి స్థానంలో శుబ్‌మన్ గిల్‌కు వన్డే జట్టు పగ్గాలను అప్పగించారు.

## ఓటీటీలోకి రాబోతున్న 'మిరాయ్'

టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా నటించిన 'మిరాయ్' బాక్సాఫీసు వద్ద సంచనాలు సృష్టిస్తోంది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి రికార్డులు క్రియేట్ చేస్తూ దూసుకుపోతుంది.అన్ని ప్రాంతాల్లో భారీ కలెక్షన్లు రాబడుతూ సినీ సెలబ్రిటీల ప్రశంసలు పొందుతోంది. ఇప్పటివరకు ఈ సినిమా ఏకంగా రూ. 150 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. కేవలం రూ. 60 కోట్ల బడ్జెట్‌తో విజువల్ వండర్‌గా వచ్చి ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటోంది. దీంతో సినీ ప్రియులంతా ఈ చిత్రం ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈక్రమంలో.. తాజాగా, 'మిరాయ్' డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైనట్లు అధికారిక ప్రకటన విడుదలైంది. కేవలం నెలరోజులకే ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుండటం విశేషం. ఈ చిత్రం హక్కులను ప్రముఖ సంస్థ జియో హాట్‌స్టార్ సొంతం చేసుకోగా.. అక్టోబర్ 10 నుంచి తెలుగు, తమిళ, మలయాళ కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటించారు. "తొమ్మిది గ్రంథాలు. అనంతమైన శక్తి. బ్రహ్మాండాన్ని రక్షించడానికి ఒక సూపర్ యోధుడు. భారతదేశం సొంత సూపర్ హీరో మిరాయ్, అక్టోబర్ 10 నుండి మీ ఇంటి రాబోతున్నారు" అనే క్యాప్షన్ జత చేశారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న ప్రేక్షకులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. తేజ సజ్జా, కార్తీక్ ఘట్టమనేని కాంబోలో వచ్చిన ఈ సినిమాను పీపుల్ మీడియా బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఇక ఇందులో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో మంచు మనోజ్ విలన్‌గా నటించగా.. జగపతిబాబు, శ్రియా శరణ్, జయరామ్ కీలక పాత్రలో కనిపించి నటనతో మెప్పించారు.



## ప్రభాస్‌లా నేను కూడా.. అందుకే అలా పిలుస్తారు



'కేజీఎఫ్' సినిమాతో హీరోయిన్‌గా పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి.. తర్వాత అడపాదడపా దక్షిణాదిలో మూవీస్ చేస్తోంది. ఈ ఏడాది నాని 'హిట్ 3'తో వచ్చింది. సక్సెస్ అందుకుంది. ఇప్పుడు 'తెలుసు కదా' అనే తెలుగు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. అక్టోబరు 17న థియేటర్లలో రానున్న ఈ మూవీ ప్రమోషన్లలో మాట్లాడుతూ తనని ఫ్రెండ్స్ అందరూ లేడీ ప్రభాస్ అని పిలుస్తారని చెప్పింది. అందుకు గల కారణాన్ని కూడా బయటపెట్టింది. 'నేను ప్రభాస్‌లా సోషల్ మీడియాలో ఎక్కువ ఉపయోగించను. అందుకే నా స్నేహితులందరూ నన్ను లేడీ ప్రభాస్ అని పిలుస్తుంటారు' అని శ్రీనిధి శెట్టి చెప్పుకొచ్చింది. అయితే ఈ విషయమై ప్రభాస్ అభిమానులు భిన్నంగా స్పందిస్తుంటారు. తమ ఫేవరెట్ హీరోకి లేడీ వెర్షన్ అంటే అనుష్కనే అవుతుందని మాట్లాడుకుంటున్నారు. అయితే శ్రీనిధి శెట్టి కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీనిధి కెరీర్ విషయానికొస్తే.. 2018 నుంచి ఇప్పటివరకు ఐదు సినిమాలు మాత్రమే చేసింది. కేజీఎఫ్ రెండు పార్ట్స్ హిట్ అయ్యాయి. తమిళంలో విక్రమ్ సరసన 'కోబ్రా' చేసింది. ఇది ఫ్లాప్ అయింది. తెలుగులో నానితో చేసిన 'హిట్ 3' ఆకట్టుకుంది. ఇప్పుడు సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా'లో ఓ హీరోయిన్‌గా చేసింది. ఈ మూవీ హిట్ అయితే ఈమెకు మరిన్ని అవకాశాలు వచ్చే ఛాన్సుంది. త్రివిక్రమ్-వెంకటేశ్ సినిమా కోసం ఈమెను హీరోయిన్‌గా తీసుకున్నారనే రూమర్ వినిపించింది. దీని గురించే 'తెలుసు కదా' ప్రమోషన్లలో అడగ్గా.. ఈ ప్రాజెక్ట్ విషయంలో తనని ఎవరు సంప్రదించలేదని క్లారిటీ ఇచ్చింది.

## మళ్లీ 'సీరియస్' గా శ్రీ విష్ణు



యువ కథానాయకుడు శ్రీ విష్ణు కెరీర్ ఆరంభంలో ఎక్కువగా సీరియస్ సినిమాలే చేసేవాడు. కొంచెం ముభావంగా, సీరియస్‌గా కనిపించే అతడికి ఆ తరహా పాత్రలే సూటవుతాయి అనిపించేది. అప్పట్లో ఒకడుండేవాడు, నీదీ నాది ఒకే కథ లాంటి చిత్రాల్లో సీరియస్ పాత్రలు చేసి మెప్పించాడు శ్రీ విష్ణు. ఐతే తర్వాత తన ఇమేజ్ మారిపోయింది. బ్రోచేవారెవరురా, సామజవరగమన, శ్వాగ్, సింగిల్ లాంటి కామెడీ చిత్రాలతో అతను ప్రేక్షకులను ఇంప్రెస్ చేశాడు. వీటి కంటే ముందు అతను చేసిన సీరియస్ సినిమాలన్నీ తేడా కొట్టాయి. అర్జున ఫల్గుణ, అల్లూరి లంటి సినిమాల తర్వాత ఇక సీరియస్ సినిమాలు చేస్తే వర్కవుట్ కావేమో అన్నట్లుగా వరుసగా ఎంటర్టైనర్లే చేశాడు శ్రీ విష్ణు. ఐతే ఇప్పుడు ఈ యంగ్ హీరో మళ్లీ 'సీరియస్' బాట పడుతున్నాడు. 'కామ్రేడ్ కళ్యాణ్' పేరుతో శ్రీ విష్ణు కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. జానకిరామ్ అనే కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. నిర్మాణ సంస్థ కూడా కొత్తదే. కోన వెంకట్ సమర్పణలో వెంకటకృష్ణ, సీత అనే డెబ్యూ ప్రొడ్యూసర్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో శ్రీ విష్ణు నక్సలైట్ పాత్ర చేస్తున్నాడు. 1992లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మాడుగుల అనే ప్రాంతంలో జరిగే కథ ఇది. ఇందులో శ్రీ విష్ణు ద్విపాత్రాభినయం కూడా చేస్తున్నాడట. ఐతే నక్సలైట్ కథలకు ఈ మధ్య గిరాకి బాగా తగ్గిపోయింది. వాటిని ఎంత బాగా తీసినా.. ఇప్పటి ప్రేక్షకులకు పెద్దగా ఎక్కట్లేదు. 'విరాటపర్వం' లాంటి మంచి సినిమాకు ఎలాంటి ఫలితం దక్కిందో తెలిసిందే.

## ధనుష్ అదిరిపోయే ప్లాన్.. అప్పుడే మరో సినిమా రిలీజ్..!



యాక్టర్ కమ్ డైరెక్టర్‌గా ఇండస్ట్రీలో ఫుల్ బిజీగా ఉన్న సెలబ్రిటీల్లో ఒకరు ధనుష్. ఇటీవలే ఇడ్లీ కడై సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ తమిళనాడులో మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా ధనుష్ నటిస్తోన్న హిందీ ప్రాజెక్ట్ తేరే ఇష్క్ మే నవంబర్‌లో విడుదల కానుంది. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబోలో మూడోసారి వస్తోన్న ఈ చిత్రంలో కృతిసనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా ఈ సినిమా విడుదల కాకముందే మరో చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. %ూశీతీ ంష్ట్రశీఓష్ట్రఱశ్రీ% ఫేం విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్న చిత్రం ధనుష్ 54. వేల్స్ ఫిల్మ్ ఇంటర్‌నేషనల్ బ్యానర్‌పై ఇషారి గణేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ కూడా ఇప్పటికే పూర్తి చేశాడట ధనుష్. అంతేకాదు ఈ మూవీని 2026 ఫిబ్రవరిలో అభిమానుల ముందుకు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. ఇదే నిజమైతే ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించనుండటం పక్కా అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. సినిమాలు చేసే విషయంలో ధనుష్ స్పీడును చూసిన అభిమానులు షాకవుతున్నారు.



## జాన్వీ కపూర్ ఇక జాగ్రత్త పడాల్సిందే

ఒకపక్క టాలీవుడ్ లో జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి అగ్ర హీరోల సరసన ఆఫర్లు పడుతున్న బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ అటు హిందీలో టయర్ 2 స్టార్లతో జట్టు కడుతూ వరస ఫ్లాపులు మూటగట్టుకుంటోంది. పెర్ఫార్మన్స్ పరంగా తన వంతు లోపం ఏమీ లేకపోయినా సబ్జెక్టు సెలక్షన్ లో చేస్తున్న తప్పుల వల్ల గుర్తుండిపోయే సినిమాలు రావడం లేదు. ఆ మధ్య పరం సుందరి ఏం చేసిందో చూశాం. తాజాగా సన్నీ సంస్కారికి తులసి కుమారితో నిన్న థియేటర్లలో అడుగు పెట్టింది. రెండు పాటలు, కాసింత కామెడీ తప్ప మిగిలినదంతా రొట్ట రొటీన్ వ్యవహారమంటూ క్రిటిక్స్ ఈ మూవీ గురించి గట్టిగా తలంటేశారు.వరుణ్ ధావన్ హీరోగా నటించిన సన్నీ సంస్కారికి తులసి కుమారిలో ఎంటర్ టైన్మెంట్ ని ప్రధానంగా టార్గెట్ చేసుకున్నారు కానీ అది ఎంత రెగ్యులర్ గా వెళ్తోందో దర్శకుడు శశాంక్ కేతన్ గుర్తించకలేకపోయాడు. కథగా చూసుకుంటే సన్నీ (వరుణ్ ధావన్) అనే కుర్రాడికి ప్రాణంగా ప్రేమించిన గర్ల్ ఫ్రెండ్ (సన్యా మల్హోత్రా) హ్యాండ్ ఇచ్చి బాగా డబ్బున్న వాడిని పెళ్లి చేసుకోవడానికి నిర్ణయించుకుంటుంది. దీంతో ఒళ్ళు మండిన సన్నీ ఆ పెళ్లి కొడుకు ఇష్టపడిన తులసి (జాన్వీ కపూర్) అనే అమ్మాయితో చేతులు కలుపుతాడు. కొత్త జంటకు బుద్ధి చెప్పాలని డిసైడై ఒక ప్లాన్ వేసుకుంటారు. దాన్ని తెరమీదే చూసి తరించాలి. అవుట్ డేటెడ్ ట్రీట్ మెంట్ తో సన్నీ సంస్కారికి తులసి కుమారి అధిక శాతం విసుగు తెప్పిస్తుంది. ప్రతి సన్నివేశం ఈజీగా ముందే ఊహించేలా స్క్రీన్ ప్లే సాగడం ప్రధానమైన మైనస్. జాన్వీ, సాన్య పోటీపడి నటించినప్పటికీ పాత చింతకాయ పచ్చడి స్టోరీలో అవి కొట్టుకుపోయాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,